

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం, 21 మే 2025

పేజీలు 10


## ప్లానింగ్ అధికారి కొంపముంచుతున్న


# ప్లానర్స్ కాల్ లిస్ట్!


ఆ ఉన్నత అధికారి స్వస్థలం అనంతపురమే. ఇవ్వకూడదన్న ప్రభుత్వ నిబంధన ఉన్నా ఆరోగ్యం సాకు చూపి పెద్ద పీట వేశారు. అయితే ఆ అధికారి విధి నిర్వహణలో ప్రభుత్వానికి ప్రజలకు చేసే మేలేమో గాని, ప్రభుత్వం ఇచ్చే జీతం సరిపోదు అన్నట్లుగా నెలసరి రూ. లక్షల్లోనే అక్రమార్జనతో ఆనందంలో కేరింతలు కొడుతున్నాడట. ఇప్పటికే ఆయన ఆస్తులు ప్రభుత్వానికి లెక్క చూపలేనంత తెప్పగా ఓ మోస్తారులో పెరిగిపోయాయని తెలిసింది. ఆయన ఎక్కడ పనిచేసినా ఆ చోట ఓ ఇద్దరినీ అక్రమ వసూళ్లకు సెటిల్మెంట్లకు వారధిగా వాడుకుంటున్నారన్న బహిరంగ విమర్శలు వ్యక్తమవుతున్నాయి..

మామూళ్లకు ఒకరు సెటిల్మెంట్లకు మరొకరు అవినీతికి బాసటగా

నెలసరి అక్రమార్జనతో ఆనందంలో ఉన్నతాధికారి







తీగ లాగితే కదిలిన అక్రమ వసూళ్ల డొంకలు

అనంతపురం మేజర్ న్యూస్ (నెట్వర్క్):

### ఉన్నతాధికారి కొంప ముంచుతున్న కాల్ లిస్ట్

ఒకరు ఆ ఉన్నతాధికారి పనిచేసే కార్యాలయంలో మరొకరు మడకశిర ప్రాంతంలో పనిచేసే మరో ప్లానర్. కార్యాలయంలో పనిచేసే ఆ ప్లానర్ పేరులో మొదటి అక్షరం ఓం.. అదేవిధంగా మడకశిరలో పనిచేసే మరో ప్లానర్ పేరులో లాస్ట్ గౌడ్. వీరిద్దరూ ఆ ఉన్నత అధికారికి చేసే సేవలు ఏంటప్ప అంటే. అవినీతి చేసే ప్లానింగ్ అధికారులే టార్గెట్ ఏ రోజు ఏ పత్రికలో ప్లానింగ్ అధికారులపై వార్తలు వస్తాయో ఆరోజు వారికి పండుగే. ఎవరు బాగా అవినీతి చేస్తున్నారు, ఎవరు బాగా సంపాదిస్తున్నారు అన్నది బాగా అన్వేషించి ఇక దారిలోనే వసూళ్లు చేయడం మొదలు పెడతారట. నీపై అధికారి చాలా సీరియస్ గా ఉన్నాడని చెప్పి, మీకు మెమోలు, బదిలీ చేసేందుకు కూడా సిద్ధమవుతున్నారని సమాచారం అందిస్తూ, మిమ్మల్ని తప్పించాలంటే ఒకటే మార్గం ఆ మొత్తం.. ఇస్తే ఆ సారు సపోర్టు మీకు ఎల్లవేళలా ఉంటుందంటూ ఆ కార్యాలయంలో ఉన్న ఆ ప్లానర్

02



## రొక్కం.. వైద్యో.. సర్టిఫికెట్!

### జైల్లో ఉన్న ఖైదీకి మెడికల్ సర్టిఫికెట్

- అక్రమ కాసుల కోసం అడ్డదారుల్లో ఓ ప్రభుత్వ వైద్యుడు
- టచ్ చేస్తే ఊరంతా కామ'లీలలే

వెలుగులోకి ఓ ప్రభుత్వ ఉద్యోగి చెక్ బౌన్స్ వ్యవహారం

దర్యాప్తు సంస్థలు నిఘా పెడితే పోస్టింగ్ ఊస్టింగ్ కటకటాలే...

మిగతా 2లో

### అక్రమ కాసుల మేతకు సర్పంచ్ గండ్లు

తాడు లేని బొంగరం గిరా గిరా తిరిగినట్లుగా ఆ అనధికార గాలి మరలు ఆ యా గ్రామాల్లో తిరిగి సుజలాం మరెందరికో సు" ఫలాలను అందించాయన్నది స్పష్టంగా కనబడుతుంది. సింగనమల నియోజకవర్గంలోని నార్పల మండలం రంగాపురం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వం స్థానిక అధికార పాలకుల నుండి నిబంధన మేరకు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా యదేచ్ఛగా ఐదేళ్ల కిందటే అడ్డదిడ్డంగా ఆ పంచాయతీ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసేశారు.







# సుజలాం సు'ఫల'మెవ్వరికో!?

అక్రమాలపై చర్యలకు మండలాధికారి దాగుడుమూతలు

- గత ఐదేళ్ల వ్యవధిలోనే రూ. కోట్లలో పన్నుకు పంగనామం
- తొలగింపే లక్ష్యంగా ఏకగ్రీవ తీర్మానానికి పంచాయతీ సన్నద్ధం

గ్రామ ప్రజల నిర్ణయమే శిరోధార్యమన్న ఎమ్మెల్యే శ్రావణి

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్

వీటిపై పెద్దగా అవగాహన లేని ఆ పంచాయతీ ప్రజలు అన్ని అనుమతులు తీసుకొని ఉంటారులే, తమ ప్రాంతం తమ పంచాయతీ వీటి ద్వారా బాగా అభివృద్ధి చెందుతుందిలే అని భావించారు. ఏడాది కాదు ఏకంగా ఐదేళ్లు గడిచిపోయాయి. ఈ గాలి మరల ద్వారా పంచాయతీ అభివృద్ధి దేవుడికీ ఎరుక గాని అసలుకే ఎసరు పెట్టేశాయని తెలిసింది. వీటి ఏర్పాటు కారణంగా రైతులు పండించే పొలాలలో పంట సరిగా రాక ప్రస్తుతం ఆ ప్రాంతంలో బీళ్లుగా

మిగతా 4లో



### తాడిపత్రి అభివృద్ధికి తోడ్పాటు అందించండి

**రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ను కోరిన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి**

అనంతపురం, మేజర్ న్యూస్ : తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత ను తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి కలిసి విన్నవించారు. మంగళవారం విజయవాడ కు చేరుకున్న ఆయన పలు కీలక అంశాలను ఆయన ఆమె తో చర్చించారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

### కల్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అభిమాన సంఘం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : సినీ హీరో, నందమూరి తారక రామారావు (జూనియర్ ఎన్టీఆర్) మంగళవారం జన్మదిన వేడుకలను తమ అభిమానులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని కల్యం గ్రామంలో తమ అభిమానులు హనుమేష్, రమేష్, జైరాం, మంజు, ఇతర అభిమానులతో కలిపి పెద్ద ఎత్తున కేక్ కోసి, గ్రామస్తులకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు, అత్యధికంగా పాల్గొన్నారు.

## యలగలవంక గ్రామంలో కొత్త బోరు, వీధిలైట్లు ఏర్పాటు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నరసాపురం గ్రామ పంచాయతీలో ఉన్న యలగల వంక గ్రామంలో నూతనంగా మంచినీటి బోరు అధికారులు, సర్పంచ్ సమక్షంలో మంగళవారం వేయడం జరిగింది. అనంతరం అధికారులు, సర్పంచ్ మాట్లాడుతూ యాలగల వంక గ్రామంలో గత రెండు నెలలుగా మంచినీటి సమస్య ఉన్నందున త్రాగినీటి పరిష్కారం కొరకు గ్రామంలో కొత్తగా బోర్ వేయడం జరిగిందని అలాగే నరసాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో కొత్తగా వీధిలైట్లు ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ హర్షవర్ధన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వర్లశంకర్, మారుతి, లేపాక్షి తదితరులు పాల్గొన్నారు.

## ప్లానింగ్ అధికారి కొంపముంచుతున్న ప్లానర్స్ కాల్ లిస్ట్!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆ ఉన్నత అధికారి పరిధిలోని ప్లానర్లకు సంకేతాలు పంపుతూ నెల నెల వసూళ్ల పర్వం సాగిస్తున్నారని తెలిసింది. ఇదే కాదు ప్రభుత్వానికి అవినీతి చేసే ఆ ప్లానింగ్ ఉద్యోగులు చూపిస్తున్న యాన్యువల్ రిపోర్ట్ కూడా తప్పులు తడకగా ఉందని, ఇంక మిమ్మల్ని ఎవరూ కాపాడలేరు మేము చెప్పింది వినాల్సిందే అన్నట్లు గా ఆ ఉన్నతాధికారి కోసమని నెల నెలా ఇచ్చుకునేలా ఓ డీల్ కుదుర్చుకుంటారట, ఆ మొత్తాలు కూడా నేరుగా ఆ అధికారి బ్యాంకు ఖాతాలోకి కాకుండా కార్యాలయంలో పనిచేసే ఆ ప్లానర్ ఖాతాలోకి వేసుకొని ఆ అధికారికి ఇస్తున్నట్లు తెలిసింది. ఇక మరో ప్లానర్ బయటవైపు అంతా ఎక్కడెక్కడ ఆ ప్లానింగ్ కు సంబంధించిన అక్రమ వసూళ్లకు శ్రీకారం చుడుతున్నారని, ఇదే కాక ఈ ప్లానరే స్వతహాగా వెంచర్లు వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని తెలిసింది. ఆ వ్యాపారంలో ఆ ఉన్నతాధికారికి వాటాలు ఉన్నాయన్న బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుతం ఆ ఇద్దరి కాల్ లిస్ట్ ఆధారంగా దర్యాప్తు నిఘా సంస్థలు కాసింత దృష్టి పెట్టిన ఆ ప్లానింగ్ ఉన్నతాధికారి కొంప కొల్లేరు కావడం తథ్యమని అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. అసలు ఎవరు ఆ ప్లానర్స్, ఆ ఉన్నతాధికారికి ఏ మేరకు లబ్ధి చేకూరుస్తున్నారు. ఆ ఉన్నత ప్లానింగ్ అధికారి సంపాదించిన ఆస్తులు ఎంత అవి ఎక్కడెక్కడ ఉన్నాయన్న మరింత సమాచారం "మేజర్ న్యూస్" కు అందుతుంది. వాటన్నింటిని సమగ్ర సమాచారంతో మరో కథనంలో పాఠకులకు ఉన్నతంగా ఉన్నతాధికారులకు వివరించే ప్రయత్నం చేస్తాం.

## గంగవరం సమీపంలో పేకాట శిబిరంపై దాడులు

### 6మంది అరెస్ట్... రూ.23,200లు నగదు స్వాధీనం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గంగవరం గ్రామ సమీపంలో పెట్రోల్ బంకు వెనక కంపచెట్లలో పేకాట ఆడుతున్న వారిపై దాడులు నిర్వహించి 6మందిని అదుపులో తీసుకున్నట్లు ఏఎస్ఐ రామ్ దాస్ తెలిపారు, రాబడిన సమాచారం మేరకు గంగవరం పెట్రోల్ బంక్ వెనక కంప చెట్ల లలో పేకాట ఆడుతున్న వారిపై దాడులు నిర్వహించి ఆరు మందిని అరెస్ట్ చేసి, నగదు రూ. 23,200లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడమైనది అని ఏఎస్ఐ తెలిపారు దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున, పోలీసులు రవి, నాగభూషణ, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుంచి యర్రగుడి గ్రామంలో శ్రీ హనుమంతరాయ స్వామి గోపుర కలశ ప్రతిష్ట...

## హనుమజ్జయంతి మహోత్సవ వేడుకలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని యర్రగుడి గ్రామంలో బుధవారం, గురువారం రెండు రోజులు పాటు శ్రీ హనుమంతరాయ స్వామి గోపుర, కలశ ప్రతిష్ట కార్యక్రమం మరియు హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తెలిపారు. స్వస్తిశ్రీ విశ్వా వసు నామ సంవత్సర వైశాఖ బహుళ నవమి 21వ తేదీ బుధవారం దేవాలయ నూతన గోపుర కలశ ప్రతిష్ట మరియు సంప్రోక్షణ కార్యక్రమాలు వేద పండితులచే జరుపుటకు దైవాజ్ఞులచే నిశ్చయించబడినది. కావున భక్తాదులు కార్యక్రమాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులగదరని మనవి చేశారు. కార్యక్రమం వివరాలు బుధవారం ఉదయం 8.10ని.ల నుండి గంగపూజ, గోపూజ, పుణ్యహవాచనం కలశస్థాపన. ఉ.9:45 ని.ల నుండి అంగ న్యాస, కళాన్యాస జీవకళాన్యాస మరియు హెూమలు మ.12.30 ని.ల నుండి మహాబలి, పూర్ణాహుతి, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగాలు మ.1.00 నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును, అలాగే 22వ తేదీ గురువారం (హనుమజ్జయంతి) ఉ.7.35 ని.ల నుండి మహాగణపతి పూజ, హనుమంతరాయ మూల విరాట్ కు పంచామృత అభిషేకం, అలంకారం, హనుమాన్ చాలీసా పారాయణం ,అష్టోత్తర శతనామ పూజ, నైవేద్యం, మహా మంగళ హారతి, తీర్థప్రసాద వినియోగం నిర్వహించెదరు. పై కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు పాల్గొని శ్రీ హనుమంతరావు స్వామి కృపకు పాత్రులగుదురని మనవి చేశారు.

## పెన్నహోబిలం హుండీల ఆదాయం రూ.15 లక్షల 85వేలు

### అన్నదానం హుండీ ఆదాయం రూ. 8,212వేలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని పెన్నహో బిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని స్వామివారికి భక్తాదులు హుండీల ద్వారా సమర్పించిన నగదు కానుకలను లెక్కించినట్లు దేవాలయ కార్యనిర్వాహణా ధికారి సాకే రమేష్ బాబు తెలిపారు. మంగళవారం బ్రహ్మో త్సవాల పర్యవేక్షణ అధికారి డి.పాండురంగారెడ్డి పర్యవేక్షణలో దేవదాయ శాఖ అధికారులు ఇన్స్పెక్టర్ వన్నూరు స్వామి, కే రాణి హుండీలను తెరిచి లెక్కించినట్లు చెప్పారు. బ్రహ్మోత్స వాల సందర్భంగా శ్రీవారిని దర్శించుకున్న భక్తులు13 రోజుల్లో హుండీల ద్వారా స్వామికి సమర్పించిన మొత్తాలను ఉదయం నుంచి సాయంత్రం వరకు లెక్కించినట్లు తెలిపారు. లెక్కింపులో ఆలయానికి రూ.15, 85,888ల ఆదాయం సమ కూరినట్లు ఆయన తెలిపారు. అన్నదానం హుండీ ద్వారా రూ. 8,212 ల నగదును భక్తులు విరాళంగా సమకూర్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ హనుమాన్ సేవా సమితి, అనంతపురం శివాలయం సేవాసమితి, ఉరవకొండ షిరిడి సాయి సేవా సమితి సభ్యులు, తెదేపా మండల కన్వీనర్ ఎన్. విజయ భాస్కర్, పార్టీ మండల కార్యదర్శి జంగడి గోవిందు, పార్టీ నాయకులు గుర్రం నరేష్, కోనాపురం రమేష్, ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రముఖ సినీ నటుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మనుమడు, సినీ నటుడు నందమూరి హరికృష్ణ తనయుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను ఎన్టీఆర్ అభిమాన సంఘం ఉరవకొండ పట్టణ అధ్యక్షులు ఈడిగ వేణు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు ను పురస్కరించుకొని ఆయన అభిమానులు ప్రసిద్ధ శైవ క్షేత్రం స్థానిక గవి మఠంలో వెలసిన గవి సిద్దేశ్వర స్వామికి అర్చకులు విరుపాక్షి ఆధ్వర్యంలో ఆయన పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక కవితా హెూటల్ కూడలి దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటం వద్ద ఆయన మనుమడు జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. పట్టణ అధ్యక్షుడు ఈడిగ వేణు గౌడ్ మాట్లాడుతూ తమ అభిమాన నటుడు జూనియర్ ఎన్టీఆర్ సినీ రంగంలో మరిన్ని అవార్డులు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు మల్లి, టి. వీరేశ్, మణి చౌదరి, తాజుద్దీన్, చెన్నకేశవులు, మురళి, మహేష్, చాంద్ భాషా, మణి, బాబు తదితరులు పాల్గొన్నారు.

### ఆడపిల్లలను పుట్టనిద్దాం..

## చదవనిద్దాం... ఎదగనిద్దాం

### రాకెట్లలో బేటి బచావో - బేటీ పడావో కార్యక్రమం




ఉరవకొండ, మేజర్ న్యూస్ : తల్లిదండ్రులు ఆడపిల్లల పట్ల వివక్ష చూపకుండా ప్రతి ఒక్కరూ ఆడపిల్లను పుట్టనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అనే ఆలోచనతో ముందుకు సాగాలని హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. ఎండి షఫీ, సిహెచ్ఓ నాగ రంగయ్య అన్నారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ని రాకెట్ల గ్రామంలో మంగళవారం ఆడపిల్లను సంరక్షిద్దాం, ఆడపిల్లను చదవనిద్దాం అనే అంశంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కొంతమంది తల్లిదండ్రులు ఆడపిల్ల లను చదివించకుండా సరైన వివాహ వయస్సు రాకుండానే బాల వివాహాలు చేస్తున్నారని ఇది అమానుషమని గుర్తు చేశారు. పుస్తకాలు మోసే వయసులో పుస్తెల భారం వద్దని సూచించారు. బాల్యవివాహాలతో అమ్మాయిల శారీరక, మానసిక ఆరోగ్యం చినిస్తోందని, గృహహింస లైంగిక హింసకు దారిచేస్తుందని తెలిపారు. బాల్యవివాహాలతో అమ్మాయిల చదువు పాడవుతుందని, వారి భవిష్యత్తు అంధకారమవుతుందని హెచ్చరించారు. అమ్మాయిలకు నిర్దేశిత వయసు లోపే పెళ్లిళ్లు చేస్తే వారికి పుట్టబోయే పిల్లలపై ప్రతికూల ప్రభావం పడి, బరువు తక్కువ, మృత శిశువు పుట్టడం, అనారోగ్యంతో కూడిన శిశువుకు జన్మనివ్వడం లాంటివి చోటు చేసుకుంటాయని అవగాహన కల్పించారు. అనంతరం గర్భస్థ లింగా నిర్ధారణ విరోధక చట్టంపై దేశా నిర్దేశం చేశారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి గర్భంలో ఉన్నది ఆడ శిశువు అని తెలిసి బ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని, ఇలాంటి చర్యలు చట్టరీత్యా నేరమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు జి. శేఖర్, స్వర్ణలత, స్టాఫ్ నర్సులు సునీత, జినాతున్నిసా, కుమారి భాయ్ వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రొక్కం.. వైద్యో.. సర్టిఫికెట్!!!

అనంతపురం, మేజర్ న్యూస్ : రొక్కం మనిషిని ఏస్థాయికయినా దిగజారుస్తుంది . ఏ విధంగా నైనా మార్చేస్తుంది. ఏ పనైనా చేయిస్తుంది అనడానికి ఇదొక చక్కటి ఉదాహరణ. రొక్కం వైద్యో సర్టిఫికెట్ ఏంటి ఈ కథ రొటీన్ అనుకుంటున్నారా.. కాదండి వింటే కళ్ళు బైర్లు కమ్మాల్సిందే. ఓ ప్రభుత్వ వైద్యుడు అక్రమ కాసుల సంపాదన, విలాస జీవితం కోసం తొక్కిన అడ్డదారుల్లో ఇది ఒకటి. ఓ ప్రభుత్వ ఉద్యోగి చెక్ బౌన్స్ కేసులో జైలుకు వెళ్లాడు. ఆ జైలుకు వెళ్లిన సమయంలోనే మన డాక్టర్ ఎలాంటి వైద్య పరీక్షలు చేయకుండా అసలుకు ఆయన్ను చూడకుండానే రొక్కం తీసుకొని మెడికల్ సర్టిఫికెట్ మంజూరు చేశారు. ఇక్కడే అసలు కథ మొదలవుతుంది. ఇలా ఈ డాక్టర్ ఈ ఒక్కటే కాదు తనకు నచ్చినట్లుగా అక్రమ కాసుల కోసం సర్టిఫికెట్లను ఏరులై పాలించారట. అందులో ఇది ఒకటి అని తెలిసింది. ఆ సర్టిఫికెట్ అలా ఎలా ఇచ్చాడు అంటే ఈ వైద్యుడినీ టచ్ చేస్తే ఊరంతా కామ లీలలే అన్న బహిరంగ విమర్శలు లేకపోలేదు. ఈ ఒక్క మెడికల్ సర్టిఫికెట్ విషయంపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు నిఘా పెడితే ఆ వైద్యుడికి పోస్ట్ ఊస్టింగ్ తో పాటు కటకటాలు కూడా తప్పవని పలువురి అభిప్రాయం. అసలు ఎవరా వైద్యుడు, ఆయన ఎవరికి సర్టిఫికెట్ ఇచ్చాడు. ఏ సమయంలో సర్టిఫికెట్ ఇచ్చాడు. ఇలాంటి సర్టిఫికెట్స్ ఇవ్వడం వల్ల జరిగిన నష్టాలు ఏంటి అన్నది మరో కథనంలో "మేజర్ న్యూస్" పక్కా ఆధారాలతో అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా పాఠకులకు తెలియజేస్తాము.

# "సూర్య" కథనానికి స్పందన

**మెడికల్ కళాశాల హాస్టల్ మెస్ బిల్లుల అవకతవకలపై విచారణ**

**సమగ్రంగా విచారించిన డీఎంఈ నరసింహం, అదనపు డిఎం ఈ వెంకటేశ్వరరావు**

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్**

**విచారణలో విస్తు గొలిపే అంశాలు బయటకు**

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల హాస్టల్ మెస్ బిల్లుల అవకతవకలపై రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నరసింహం సమగ్ర విచారణ చేశారు. దీంతో గత కొద్ది రోజుల నుంచి ప్రభుత్వ మెడికల్ కళాశాల హాస్టల్ లో నిధుల అవకతవకల వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేపిన నేపథ్యంలో నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలతో అధికారులను పరుగులు పెట్టించింది. ఏకంగా మంగళవారం హుటాహుటిన అనంతపురం నగరానికి చేరుకున్న డీఎంఈ డాక్టర్ నరసింహం, అదనపు డిఎంఈ డాక్టర్ వెంకటేశ్వరరావు కళాశాలలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు సమగ్రంగా విచారించారు. మొత్తం జరిగిన విషయాన్ని సంబంధిత వార్డెన్ అసిస్టెంట్ వార్డెన్ ఇతర సిబ్బందితో పాటుగా వైద్యాధికారులతో ప్రత్యేకంగా వేరువేరుగా సమావేశాలను నిర్వహించారు. ఈ అంశానికి సంబంధించి గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ మెడికల్ కళాశాల హాస్టల్ లో నిధుల దుర్వినియోగం పక్కదారి పట్టడంపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చినా నేపథ్యంలో అసలు ఈ అంశంలో ప్రధాన సూత్రధారులు ఎవరు ఇంత తతంగం జరుగుతుంటే ఏమి చేస్తున్నారంటూ ఆయన ప్రశ్నించారు.

**ప్రిన్సిపల్ పై ప్రశ్నల వర్షం కురిపించారు**

ప్రధానంగా ప్రభుత్వ మెడికల్ కళాశాల హాస్టల్ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగ మారిన నేపథ్యంలో దినపత్రికలు కథనాలు ప్రచురించిన తరువాత అసలు విచారణకు కమిటీ వేశారా అని ప్రశ్నించారు. దీనికి ఎలాంటి లిఖితపూర్వకమైన కమిటీ ఆర్డర్ వేయకుండా కేవలం టూ త మంత్రంగా వేసినట్లుగా సంబంధిత అధికారిని డిఎంఈకు సమాచారాన్ని అందించారు. తదనంతరం ఈ అంశానికి సంబంధించి ఆర్థిక లావాదేవీలు అవకతవకలు జరిగిన నేపథ్యంలో పోలీసు ఫిర్యాదు చేశారా అంటూ ప్రశ్నించారు. దీనికి ఎలాంటి సమాధానం అందించకపోవడంతో మొత్తం



వ్యవహారాన్ని పసిగట్టిన ఉన్నతాధికారులు జరిగిన అంశాలను నిషితంగా పరిశీలించారు. అనంతరం ఆయా శాఖలకు సంబంధించిన సంబంధిత అధికారులతో జరిగిన మొత్తం వ్యవహారాన్ని లిఖితపూర్వకంగా రాసి అందించాలని వారు వివరించారు. దీంతో సంబంధిత వైద్యాధికారులు సిబ్బంది ఇతర ఉద్యోగులు జరిగిన తతంగాన్ని పూస గుచ్చినట్లుగా రాసి అందించారు.

**సర్వత్రా విమర్శలు :** ప్రభుత్వ మెడికల్ కళాశాల వ్యవహారం గత కొద్ది రోజుల నుంచి తీవ్రమైన దుమారం రేగుతోందని ఈ అంశంలో ప్రధాన కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటిని నిజం చేస్తూ మంగళవారం జరిగిన అంశాలను పరిశీలిస్తే పెద్ద ఎత్తున ఆరోపణలు పూర్తిగా వాస్తవమని తేలినట్లుగా సంబంధిత వారు తెలియజేశారు. ఈ అంశంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఇటీవల జరిగిన దొంగతనం వ్యవహారం కనీసం పోలీసులకు ఫిర్యాదు చేయకుండా గుట్టుచప్పుడు కాకుండా వ్యవహరించడం పట్ల కూడా అనేక అనుమానాలు వ్యక్తమైన నేపథ్యంలో అనంతరం ప్రభుత్వ మెడికల్ కళాశాలకు సంబంధించి సిల్వర్ జూబ్లీ వేడుకల బలవంతపు వసూళ్ల వ్యవహారం పెద్ద ఎత్తున విమర్శలకు తావిచ్చిన నేపథ్యంలో, ప్రస్తుతం ప్రభుత్వ మెడికల్ కళాశాలలోని హాస్టల్ వ్యవహారం తీవ్ర దుమారంగా మారాయని ఏకంగా రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాశమైన నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవడం ద్వారానే ఈ అంశంలో పూర్తి అవగాహన వస్తుందంటూ పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది.

అయితే ఈ వ్యవహారంలో కఠిన చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా వివిధ అంశాలను ఆధారంగా చేసుకుని భయభ్రాంతులకు గురిచేసినట్లుగా సంబంధిత వైద్యాధికారులు ఆరోపణలు కూడా చేసినట్లుగా సమాచారం ఉంది. ఈ అంశంలో కఠిన చర్యలు తప్పవని అంటున్నారు.





# తెదేపా ఆవిర్భావమే దేశ రాజకీయాల్లో చరిత్ర

**మద్యం కుంభకోణం కేసులో జగన్ జైలుకెళ్లడం ఖాయం**

**ప్రజలకు మంచి చేస్తే ఆదరిస్తారు.. నాయకత్వాన్ని బలపరుస్తారు**

**జగన్ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తే..ముఖ్యమంత్రి చంద్రబాబు మళ్లీ అభివృద్ధి చేస్తున్నారు**

**మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**

కదిరి, మేజర్న్యూస్ : తెలుగుదేశం పార్టీ ఆవిర్బావమే భారతదేశ రాజకీయాల్లో ఓ చరిత్ర అని, బడుగు,బలహీన వర్గాల వారు సైతం రాజకీయాల్లో రాణించాలన్న ఆశయంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. పట్టణ సమీపంలోని పీవీఆర్ ఫంక్షన్ హాల్ నందు మంగళవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు వహిద్హుస్సేన్, జిల్లా అధ్యక్షులు ఆంజినప్ప ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతకుముందు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పార్టీ జెండాను ఆవిష్కరించి, ఆపై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆపై జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్యఅతిథులతో పాటు పలువురు నాయకులు మాట్లాడారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు తెదేపాను స్థాపించి బడుగు, బలహీన వర్గాల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు రాజకీయాల్లో రాణించడానికి కృషి చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ అంటేనే రాజకీయ నాయకులను తయారు చేసే యూనివర్సిటీ అని, నేడు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తెదేపా పార్టీ నుండి వచ్చిన వారేనని తెలిపారు. ఎన్టీఆర్ కూడు, గూడు, గుడ్డ నినాదంతో పార్టీని స్థాపించారని,ఆ దిశగా ముందుకెళ్లారని, అలాగే మహిళలకు ఆస్తిహక్కు, మండల వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. కార్యకర్తలే తెదేపాకు బలమన్నారు. గత ప్రభుత్వంలో మద్యం కుంభకోణం జరిగిందని, మద్యం మాఫియాకు పాల్పడిన వారిని సిట్ అదుపులోకి తీసుకొని విచారిస్తోందని, ఈ కేసులో జగన్మోహన్రెడ్డి సైతం జైలు కెళ్లడం ఖాయమన్నారు. జగన్మోహన్రెడ్డి పాలనలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మళ్లీ వ్యవస్థలకు పునర్వైభవం తీసుకొస్తున్నారన్నారు. గత పాలనలో ఐదేళ్ల పాటు జగన్ పించన్లు పెంచుకొంటూ వెళ్లారని, కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు మొదటి నెలలోనే వృద్దులకు రూ. 4వేలు ఫించన్తో పాటు మూడు నెలల పాటు అదనంగా వెయ్యి రూపాయలు కలిపి రూ. 7వేలు అందజేశారన్నారు. అలాగే ఉచిత గ్యాస్ పథకం అమలు చేశారన్నారు. రైతులకు శరాఘాతంగా మారిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ను రద్దు చేశారన్నారు. ఇంటిలో ఎంత మందికి పిల్లలు చదువుకొంటుంటే వారందరికీ రూ. 15వేలు చొప్పున ఖాతాల్లోకి వచ్చే నెలలో వేయడం జరుగుతుందన్నారు. అలాగే ఆగస్టు నెల నుంచి మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని, ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో తాను పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజల భవిష్యత్తు ఇవ్వాలని, వారికి మంచి చేయాలని, వారు అభివృద్ధి చెందాలన్న తపించే ముఖ్యమంత్రి మనకున్నారని తెలిపారు. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో తెదేపా పార్టీ మరింత పటిష్టం చేస్తున్నారని, కోటికిపైగా సభ్యాత్వాలు కలిగిన పార్టీ తెదేపానే అని, ఇందుకు మంత్రి నారా లోకేష్ కృషినే కారణమన్నారు. ప్రజలకు మంచి చేస్తేనే ఆదరిస్తారని.. వారి నాయకత్వాన్ని బలపరుస్తారని కార్యకర్తలకు సూచించారు. తాను 20 ఏళ్లకు పైగా రాజకీయాల్లో ఉన్నానని, తాను కష్టాల్లో ఉన్నప్పుడు కార్యకర్తలు తనకు అండగా నిలిచారన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం తిరిగానని,ప్రజా సమస్యలు తెలుసని, తనపై నమ్మకంతోనే ప్రజలు మద్దతుగా నిలిచారన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు పదవులు ఇవ్వడంతో పాటు వారిని ఆదుకొంటామని తెలిపారు. కదిరి నియోజకవర్గంలో పేదరికం ఎక్కువని, ప్రజలకు మంచి చేయాలని, ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలుకృషి చేస్తానన్నారు. పార్టీ కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలెవరో తనకు తెలుసన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్దిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి నెలా నాయకులు మండలాలు, గ్రామస్థాయిలో సమాశాలు నిర్వహించుకొని, ప్రజా సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. ఈ నెల 27,28,29వ తేదీల్లో కడప నందు నిర్వహించే మహానాడు కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కందికుంట పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పవన్కుమార్రెడ్డి, మహిళా నాయకురాలు పర్వీన్భాను, మున్సిపల్ చైర్పర్సన్ దిల్షాదున్నీసా, వైస్ చైర్మన్లు సుధారాణి, రాజశేఖరాచారి, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, తెదేపా నాయకులు కె.ఎస్. బహావుద్దీన్, మనోహర్నాయుడు తోపాటు మున్సిపల్ కౌన్సిలర్లు, ఆరు మండలాల తెదేపా నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

## కాలువపల్లి గ్రామంలో కిశోర వికాసం కార్యక్రమం

**పాల్గొన్న సిడిపిఓ, ఏసిడిపిఓ**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కాలువపల్లి గ్రామంలో కిషోరి వికాసం వేసవి సెలవుల కార్యక్రమంలో భాగంగా లింగ వివక్షత పై కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి మాట్లాడుతూ ఆడపిల్లలు, మగపిల్లలు ఇద్దరూ సమానమే అని ఆడపిల్లల పట్ల లింగ వివక్షత చూపించకూడదని అన్ని అవకాశాలు అబ్బాయిలకి ఇచ్చినట్లే, అమ్మాయిలకు ఇచ్చినట్లు ఐతే అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తారనీ, స్త్రీ, పురుషులు ఇద్దరూ సమానమే అనిచెప్పారు. అలాగే బాల్యవివహాలు చేయరాదనీ, అలా కాదని బాలిక తల్లితండ్రులు బాల్యవివాహాలు చేసినచో చట్టరీత్యా చర్యలు తీసుకుంటారని తెలిపారు. కిషోరి బాలికలకు లింగ వివక్షత పైన, బాల్యవివాహాలు పైన వీడియోలు ప్రదర్శించారు. అలాగే కల్చరల్ ప్రోగ్రామ్స్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ ఎల్లమ్మ, సూపర్వైజర్ అరుణ, ఎం ఎస్ కె పావని, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం, ఆశాలు కిషోర్ బాలికలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రపంచ మెట్రాలజీ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సదస్సు నిర్వహణ



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : ప్రపంచ మెట్రాలజీ దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని, ఈ రోజు అనంతపురం జిల్లా మర్చంట్స్ అసోసియేషన్ వారితో లీగల్ మెట్రాలజీ శాఖ, అనంతపురం వారి ఆధ్వర్యంలో ఒక అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వ్యాపారులు మరియు సాధారణ ప్రజలు భాగస్వామ్యమయ్యారు. కొనుగోలు విషయంలో జరుగుతున్న మోసాలు, వాటిపై చట్టపరమైన చర్యలు, మరియు వినియోగదారులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో విస్తృతంగా తెలియజేయబడింది. అలాగే వ్యాపారస్తులు తూనికలు కోలతలా విషయంలో పాఠించవలసిన అంశాలపై అవగాహన కల్పించడం జరిగినది. సదస్సులో భాగంగా వ్యాపారస్తులకు అవగాహన కల్పించేందుకు పాంప్లెట్లు పంపిణీ చేయబడి, తగిన నిబంధనలపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమం ప్రజల్లో చట్టపరమైన అవగాహనను పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించింది. సదస్సులో పి. సుధాకర్, ఆసిస్టెంట్ కంట్రోలర్, వై.జి. శంకర్, ఇన్స్పెక్టర్, యం. మహమ్మద్ గౌస్, ఇన్స్పెక్టర్, వైజి. శంకర్, ఇన్స్పెక్టర్, పి. శ్రీనివాసులు, సీనియర్ టెక్నికల్ ఆసిస్టెంట్ యం. మహమ్మద్, టెక్నీకాల్ అసిస్టెంట్, వమరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కళాకారులతో ఎయిడ్స్ పై అవగాహన నాటకం!!



సింగనమల, మేజర్ న్యూస్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బుక్కరా యసముద్రం నందు వీధి నాటకం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జంగం శ్రీనివాసులు కళా బృందం తో వీధి నాటకము ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం బుక్కరాయసముద్రం సచివాలయం వద్ద వీధి నాటకం ద్వారా హెచ్ఐవి ఎలా వస్తుంది ఎలా రాదు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అలాగే హెచ్ ఐ వి ఎయిడ్స్ తో జీవిస్తున్న వారి పట్ల చిన్న చూపు వివక్షత లేకుండా సమాజంలో ఎలా కలిసి జీవించాలి అలాగే రక్త దానం పై నాటక రూపంలో అవగాహన కల్పిస్తూ టీబీ సుఖ వ్యాధుల పై కళా బృందం వారు వారి ఆట పాటల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ. మోహనరావు , ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసులు పీ.హెచ్.ఎన్ చెన్నమ్మ హెల్త్ ఎడ్యుకేటర్ ఫాతిమా , హెల్త్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ శాస్త్రి, హెల్త్ సూపర్వైజర్ జానీ రాజ్ ,జోనల్ సూపర్వైజర్ శ్రీరాములు లింక్ వర్కర్ మారుతి , రమేష్ ,భారతి సచివాలయం స్టాఫ్ ఆశ వర్కర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ నెట్టికంటిస్వామి వారి ఉత్సవమూర్తికి సింధూరంతో లక్షార్చన



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం కసాపురం గ్రామం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి సన్నిధిలో దక్షిణాది హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మూడవరోజు శ్రీ గంధము అలంకరణలో శ్రీ స్వామివారు, ఉదయం 8:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పాత్ర కాల అర్చన, సుందరకాండ, మన్యుసూక్త, వేద పారాయణములు, శ్రీరామ ఆంజనేయ మూలమంత్ర అనుష్టానములు, మన్యుసూక్త హోమములు, భారతి తీర్థ ప్రసాద వితరణ, మరియు సాయంత్రం 4.30 నిమిషాల నుండి రాత్రి 8.30 వరకు శ్రీ స్వామి వారి ఉత్సవమూర్తికి సింధూరముతో లక్షార్చన, యాగశాల నందు సాయంకాల ఆరాధనలు, సుందరకాండ, మన్యుసూక్త వేద పారాయణములు, హోమాలు, శ్రీరామ ఆంజనేయ మూలమంత్ర అనుష్టానములు, శ్రీ స్వామి వారి ప్రాకారోత్సవం, హారతి, వేద గోష్టి, తీర్థప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీమతి కె.వాణి, ఆలయ చైర్మన్ కె సుగుణమ్మ, ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లు, నూతన వ్యవసాయ మార్కెట్ చట్టాలను తీసుకొని రావడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో మంగళవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు ) జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను, నూతన వ్యవసాయ మార్కెట్ చట్టాలను తీసుకొని రావడానికి వ్యతిరేకిస్తూ వాటిని ఉపసంహరించుకోవాలని పొట్టి శ్రీరాములు సర్కిల్లో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బి సురేష్, నాయకులు తదితరులు నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని పరిరక్షించాలి, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడాన్ని ఆపాలి, కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చెయ్యాలని, ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలి, ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలి, సంఘటిత, అసంఘటిత కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ కార్మిక చట్టాలను వర్తింప చేయాలి తదితర డిమాండ్లతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి చేస్తూన్నామన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకొని వస్తున్న నాలుగు లేబర్ కోడ్ లు కార్మిక హక్కులు నిర్వీరం చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు, బహుళ జాతి కంపెనీలకు, పెట్టుబడి దారి వర్గాలకు అనుకూలంగా ఉన్నాయని వీటిని అమలుపరిస్తే కార్మికులు కట్టు బానిసలుగా పని చేసే పరిస్థితి ఉంటుందని, ఇప్పుడు ఉన్న కార్మిక చట్టాలను అమలు పరచకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డుకుంటూ కార్మికులతో 12గంటల పని విధానాన్ని కొనసాగిస్తూ కార్మికుల శ్రమ ని దోపిడీ చేస్తున్నారని లేబర్ కోడ్లు వస్తే మరింత దోపిడీకి గురై ఉద్యోగ భద్రత, కార్మిక హక్కులు లేకుండా జీవించే పరిస్థితి ఉన్నది. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నడంతో వాటిలో పనిచేస్తున్న ఉద్యోగులు కార్మికులు అభద్రత భావంతో జీవించడం జరుగుతున్నది. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికులు రైతులు అనేక నెలల నుండి మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. ఇప్పటికైనా ఈ విధానాలను మోడీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని లేకపోతే కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టే పరిస్థితి ఉన్నదని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు రఘునాథ్ రెడ్డి రాందాస్, ఐఎఫ్టియు పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, సత్తార్, నారాయణ, షేక్షావలి, భాష, విశ్వనాథ్, గోపి, రామకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమిద్యాలకు చేరుకున్న... స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు ముగియడంతో శ్రీదేవి, భూదేవి సమేత స్వామి వారి ఉత్సవ విగ్రహాలు బహుళ అష్టమి మంగళవారం పెన్నహోబిలం నుంచి ఆమిద్యాలకు చేరుకున్నాయి. దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు ఉదయాన్నే అంతరాలయం లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి మూల విరాట్ కు విశేష పూజలు నిర్వహించి, భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించారు. ప్రతి ఏడాది ద్వజ అవరోహణం తదుపరి మరుసటి రోజు ఉత్సవ విగ్రహాలు యధావిధిగా ఆమిద్యాలకు చేర్చుట ఇక్కడి ఆనవాయతి. అందులో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పల్లకిపై కొలువు తీర్చారు. ప్రత్యేక పూజలు జరిపి భాజా భజంత్రీల నడుమ అర్చకులు గుండురావు ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాలను ఆమిద్యాలకు తీసుకెళ్లారు. గ్రామానికి చేరుకున్న స్వామి అమ్మవార్ల ఉత్సవ



విగ్రహాలను గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై దర్శించుకున్నారు. తదుపరి సతి సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను గ్రామ పురవీధుల వెంబడి ఊరేగింపుగా తీసుకెళ్లి పెన్నోబులేసుని ఆలయంలో కొలువు దీర్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల ప్రధాన కార్యదర్శి జంగడి గోవిందు, గుర్రం నరేష్, అర్చకులు రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సుజలాం సు"ఫల"మెవ్వరికో!?

▸▸ మొదటి పేజీ తరువాయి



కుల్లాయప్ప నాయుడు
రంగాపురం
పంచాయతీ సర్పంచ్

మారే పరిస్థితి ఏర్పడిందని తెలిసింది. దీంతో గ్రామ ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకొని పోగా అసలు విషయం ఇలా బయటకు వచ్చిందని తెలిసింది. ఈ గాలిమరల ఏర్పాటు పూర్తిగా అనధికారి కమని, వీటి ద్వారా పంచాయతీకి చేరాల్సిన పన్నులు పక్కదారి పడుతున్నాయని గమనించడం అప్పటికే **"మేజర్ న్యూస్"** వరుసగా ఓ రెండు కథనాలు అందులో ఒకటి మే 9 "నేతాధికారులకు మేతలు," మరొకటి మే 18 "అక్రమాల గాలిమరలు" అంటూ అందరికీ తెలిసేలా ప్రచురించడం జరిగింది. అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ సీరియస్ గ్రామాల్లో అనధికారిక గాలిమ రలు ఏర్పాటు అవుతున్నా చూస్తూ ఉన్నార ని, వీటి ద్వారా పంచాయతీలు రావాల్సిన పన్నులు రాబట్ట డంలో విఫలమయ్యారంటూ జిల్లా కలెక్టర్ "మేజర్ న్యూస్"లో వచ్చిన కథనాలను పరిశీలించి స్థానిక పంచాయతీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిసింది. అంతేకాదు స్థానిక మండల అధికారిని విచారణకు ఆదేశించారని కూడా సమాచారం. అయితే మండల అధికారి ఎందుకో మరి ఈ అనదికారిక గాలి మరలపై చర్యలు తీసుకోవాల్సింది పోయి అంటి ముట్టనట్లుగా దాగుడుమూతల దండాకోర్ అన్నట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిచ్చేలా ఉంది. కలెక్టర్ ఆదేశించినా నిష్పక్షపాతంగా విచారణ జరపకుండా ఓ ముఖ్య నేతపై అక్కడి అధికారులు, సుజలం కంపెనీ ప్రతినిధులు నెట్టి వేయడమే ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

### ప్రజాభీష్టమే శిరోధార్యం

**- సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**

గ్రామాల అభివృద్ధి గ్రామ ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని, వారి నిర్ణయమే తమ శిరోధార్యంగా భావిస్తామని, ఎలాంటి అవినీతి అక్రమాలను ప్రోత్సహించే ప్రసక్తి లేదని గాలి మరల పై వచ్చిన ఆరోపణలను ఎమ్మెల్యే కరాకండిగా ఖండించారు. గత ప్రభుత్వంలో ఏర్పాటైన ఈ గాలిమరలలో చాలా అవినీతి అక్రమాలు జరిగాయని తమ దృష్టికి కూడా వచ్చిందన్నారు. అలాంటి వాటిని ప్రోత్సహించమని ఈ అనధికారిక గాలి మరల విషయంలో సర్పంచ్ నిర్ణయాన్ని ఫైనల్ గా తీసుకుంటామనిచెప్పుకొచ్చారు.







### తొలగించే లక్ష్యంగా మూకుమ్మడి తీర్మానానికి పంచాయతీ సన్నద్ధం

తమ పంచాయతీలో ఈ గాలిమరల ద్వారా లాభం కంటే నష్టమే అధికంగా ఉందన్న విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి ఇదివరకే తీసుకెళ్లామని ఆ ప్రాంతపు సర్పంచ్ చెప్పుకొచ్చారు. ఈ అనధికారిక గాలి మరల తొలగింపు ద్వారానే తమ ప్రాంతం సుభిక్షంగా వర్ధిల్లుతుందని, గాలిమరల తొలగింపునకు పంచాయతీ సభ్యులతో ఏకపక్ష నిర్ణయం తీసుకొని సత్వరం తొలగించేలా జిల్లా కలెక్టర్ కు నివేదిస్తామని చెప్పారు.

## రైతు వ్యతిరేక నల్ల చట్టాలను అమలు చేయడం దుర్మార్గం



**ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం కృష్ణమూర్తి**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని భాజపా ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను తీసుకొచ్చి వారిని పెద్ద ఎత్తున మోసగించడం దుర్మార్గమని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం కృష్ణమూర్తి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలను నిరసిస్తూ రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన భాజపా ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని గుర్తు చేశారు.కౌలు రైతులకు వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గుర్తింపు కార్డు ఉన్న ప్రతి రైతుకు బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలన్నారు. దేవాలయ భూములను దళితులకు, భూమిలేని నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.20వేలు ఒకేసారి రైతుల ఖాతాలకు జమ చేయాలని తెలిపారు. రైతుల నుంచి వడ్డీల మాత్రమే కట్టించుకుని రుణాల నవీకరణ చేయాలన్నారు. ప్రతి రైతుకు 5బస్తాల రాయితీ వేరుశనగ పంపిణీ చేయాలని, లేదంటే రైతులతో కలిసి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగారెడ్డి, బాల రంగయ్య, మండల స్థాయి రైతు సంఘం నాయకులు పెద్ద ముష్టూరు వెంకటేశులు, సుంకన్న, సిద్ధప్ప, రవి, వీరాంజనేయులు, రైతు సంఘం నాయకులు జ్ఞానమూర్తి పాల్గొన్నారు.

## ఇంటింటి చెత్త సేకరణ పకడ్బందీగా చేపట్టాలి

**చెత్త సేకరణకు రూ.2.50లక్షల వ్యయంతో కొత్తగా 10 ట్రై సైకిళ్లు కొనుగోలు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ పకడ్బందీగా చేపట్టాలని, చెత్త సేకరణకు రూ.2.50 లక్షల వ్యయంతో 10 ట్రై సైకిళ్లు కొనుగోలు చేసినట్లు పంచాయితీ డివిజనల్ అధికారి విజయ్ కుమార్ రెడ్డి, ఎంపీడీవో రవి ప్రసాద్, మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్ తెలిపారు. మంగళవారం పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, గ్రామ సర్పంచ్ మీనుగ లలిత, పాలకవర్గం సభ్యులతో కలిసి డివిజనల్ పంచాయతీ అధికారి విజయ కుమార్ రెడ్డి కొత్త ట్రైసైకిళ్లను జండా ఊపి ప్రారంభించారు. పంచాయతీ అధికారులు, పాలకవర్గం సమన్వయంతో ఇంటింటి చెత్త సేకరణ బాధ్యతగా తీసుకోవాలన్నారు. పట్టణ ప్రజలు తమ పరిధిలోని తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి పంచాయితీ సిబ్బందికి అందించి సహకరించాలని తెలిపారు. చెత్తాచెదారాన్ని సంపద సృష్టి కేంద్రానికి తరలించి వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని, దీంతో పంచాయితీ అభివృద్ధిని మెరుగుపరచుకోవాలని డివిజనల్ పంచాయతీ అధికారి విజయభాస్కర్ రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ గౌరవ సభ్యులు పాటిల్ నిరంజన్ గౌడ్, వేల్పుల వాసుదేవుడు, రవికుమార్, మీనుగ రామాంజనేయులు, శర్మాస్, పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అనంతపురం రూరల్ మండలం నూతన కమిటీ ఎన్నిక

### – కమిటీ అధ్యక్షులుగా మారుతి ప్రసాద్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అనంతపురం రూరల్ మండలం కమిటీ ఎన్నిక ఈనెల 19న జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రెసిడెంట్ గోపీకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నికల అధికారులు వేణుగోపాల్, ఈశ్వరయ్య అధ్యక్షతన నూతన కమిటీ ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షులు గా మారుతి ప్రసాద్ , జనరల్ సెక్రటరీ గా, మురళీ కృష్ణ, ట్రెజరర్ గా అలేఖ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎస్ శివప్రసాద్ , వైస్ ప్రెసిడెంట్ గా అరుణమ్మ , డా. మనోజ్ కుమార్ , మురళీకృష్ణ , నారాయణ నాయక్ , ఆర్గనైజర్ సెక్రెటరీగా గోవింద రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా సుజాత , పోలమ్మ, నాగలక్ష్మి , వినోద్ కుమార్, విజయశ్రీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు మారుతి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న గెజిటెడ్ ఆఫీసర్ నుండి అటెండర్ వరకు అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, నెరవేర్చే విధంగా పనిచేస్తామని, సంఘం బలోపేతం కోసం కృషి చేస్తామని తెలిపారు.

## కోడిపల్లిలో కార్డెన్ తనిఖీలు



లేపాక్షి, మేజర్ న్యూస్: మండలం లోని కోడిపల్లి గ్రామంలో రూరల్ సిఐ జనార్ధన్ ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అక్రమ మద్యం అమ్మే నివాసాలు,అనుమాన స్పద ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. రోడ్ సేఫ్టీ గురించి అవగాహన, బాల్య వివాహాలు పై సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు. గొడవలు, అల్లర్ల జోలికి వెళ్లొద్దని , జీవితాలను నాశనం చేసుకోవద్దని సి ఐ జనార్ధన్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నరేంద్ర, చిలమత్తూరు ఎస్సై మునీర్ అహ్మద్, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు ఇతరులు పాల్గొన్నారు.

## భగవద్గీత పఠన పోటీలు..



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని అనఘా ఆత్రేయ దత్త పాదుక క్షేత్రంలో మంగళవారం అష్టమిను పురస్కరించుకొని వేద పండితులు మంత్రోచ్చారణలతో అనఘా వ్రతం చేపట్టారు. అనంతరం 1వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న పామిడి పట్టణ విద్యార్థులకు భగవద్గీత 12 వ అధ్యాయం నుండి మనన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు 50 మంది విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా రాజకుమార్ శర్మ, టి టి శ్రీనివాసరావు, ఎన్ ఎస్ ఎం గీత, ఎస్ ఉమాబాయి వ్యవహరించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఈ నెల 26వ తేదీన అవధూత దత్తపీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు సీతమ్మ, కార్యదర్శి ఎం హెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, సభ్యులు దత్త భోగేశ్వర విశ్వనాథ్, స్టిచ్ వెల్ శ్రీరాములు, అర్చకులు అమర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సీట్ల సంఖ్యను పెంచాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలలో 2025–26 విద్యా సంవత్సరానికి సీట్ల సంఖ్యను పెంచాలని పిడిఎస్ యూ ఆధ్వర్యంలో డిఐఓ కార్యాలయంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్ , ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ గురుకుల పాఠశాలలలో 2025 సంవత్సరంలో 5వ తరగతి ప్రవేశాలకు 1200 సీట్లు ఉంటే 7500 మంది విద్యార్థు దరఖాస్తు చేసుకున్నారని, ఇంటర్మీడియట్ సీట్లు 1145 ఉండగా 4540 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని, సీట్లకు పోటీ, డిమాండ్ ఎక్కువగా ఉండడంతో , సీట్లు దక్కని వేల మంది ఎస్సీ పేద విద్యార్థులు చదువులకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అదనపు సీట్లు పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లాకోశాధికారి బందారు శంకర్, జిల్లా నాయకులు కే.ఉదయ బాబు, తేజ, మహేంద్ర పాల్గొన్నారు.




## మండల పరిషత్ నిధులు సద్వినియోగం చేసుకోండి..

### – సర్వ సభ్య సమావేశంలో ఎంపీపీ వెంకటరత్నమ్మ




లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండల పరిషత్ నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వెంకటరత్నమ్మ పలువురు ఎంపీటీసీ సభ్యులకు సూచించారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశం లో ఏఈ వెంకటేశులు మాట్లాడుతూ సూర్య ఘర్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని, సోలార్ వలన విద్యుత్ వినియోగ దారులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పశు వైద్యాధికారి కిషోర్ మాట్లాడుతూ పాడి పశువులు కలిగిన రైతులు పశు బీమా చెల్లించి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. చిటిక వ్యాధి నివారణ కోసం 4000 టీకాలు వేయించామన్నారు. గడ్డి కొరత నివారణకు 70 శాతం సబ్సిడీతో గ్రాసం సరఫరా చేస్తామని, అదేవిధంగా 50 శాతం సబ్సిడీ తో పశు దాన సరఫరా చేస్తున్నారు. మండలానికి 132 బస్తాలు దాన వచ్చిందని, త్వరలోనే దాని త్వరలోనే రైతులకు పంపిణీ చేస్తామన్నారు. దీనిపై స్పందించిన కోడిపల్లి ఎంపీటీసీ గంగాధర్ మాట్లాడుతూ మండ లానికి 132 బస్తాలు ఏ మూలకు చాలదని, మరింత దాన సరఫరా చేయాలని తెలిపారు. పులమతి సర్పంచ్ అశ్వర్థ నారాయణ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు గత సంవత్సరం డిసెంబర్ నెలలో మంజూరైన ఇప్పటికే తమ ఖాతాల్లో జమ కాలేదు. దానిపై దృష్టి సారించాలని ఎంపీడీవో ను కోరారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ దివ్య మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడిని నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు అంజన్ రెడ్డి, లీలావతి, ఎంపీడీవో నరసింహమూర్తి, ఎంఈఓ కుళ్లాయప్ప, అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీలత, పలువురు ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు, అధికా రులు పాల్గొన్నారు.

## వైభవంగా కనుమ మారెమ్మ ఉత్సవాలు

### – హాజరైన మాజీ ఎమ్మెల్యే ఈరన్న



మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఆమిదాల గొంది గ్రామంలో మంగళవారం కనుమ మారెమ్మ ఉత్సవాలను గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఈరన్న హాజరయ్యారు. ఈ శుభ కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు స్థానిక తెదేపా నాయకులు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం అర్చకులతో అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి తీర్థప్రసాదాలను అర్చకులు నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్‌ను కలిసిన దివ్యాంగ సంఘాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఆర్డిటీకి సంబంధించి (ఎఫ్ సి ఆర్ ఏ) ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ కేంద్ర ప్రభుత్వం రెన్యువల్ చేయని కారణంగా శ్రీ మాంచో ఫెరర్‌తో సంఘాల నాయకులు కలవడం జరిగింది. ఇప్పటికే పలు దఫాలుగా రిలే దీక్షలు , ర్యాలీలు పెద్ద ఎత్తున దివ్యంగ సంఘాల ఆధ్వర్యంలో చేయడం జరిగింది. ఇంకా గ్రామ మండల స్థాయిలో పెద్ద ఎత్తున దివ్యాంగులను కలుపుకొని చేస్తామని సార్ గారితో వివరించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ పెద్దలకు కనువిప్పు కలిగే వరకు కూడా వివిధ రకాలుగా నిరసన కార్యక్రమాలు సామరస్యంగా చేస్తామని సార్ గారితో చెప్పడం జరిగింది. మాంచో ఫెరర్ గారు మాట్లాడుతూ గత పది రోజుల కిందట ఢిల్లీకి వెళ్లి పెద్దలతో సమావేశం అయ్యాను అక్కడ రెన్యువల్ కాకుండా ఫ్రెష్ అప్లికేషన్ పెట్టుకోమన్నారు కొత్తగా కూడా అప్లికేషన్ చేసి వచ్చాము త్వరలో శుభవార్త వింటామని సార్ గారు చెప్పారు. అనంత దివ్యాంగుల వెన్నెముక ఆర్డిటి సంస్థకి వెంటనే ఎఫ్ సి ఆర్ ఏ మంజూరు కావాలని ఆకాంక్షిస్తూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అందరు ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులకు వినతి పత్రాలు అందజేస్తామని ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి తరపున ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ "హరినాథ్ రెడ్డి" తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు వసంత కుమార్, కార్యదర్శి రాజేష్, కళ్యాణ దుర్గం మండల అధ్యక్షులు చెన్నమలప్ప మరియు ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి అనంతపురం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, న్యాయ సలహాదారుడు జెన్నే ఆనంద్, దివ్యాంగుల సహాయకుడు సుధాకర్, ఎంఆర్పిఎస్ నాయకుడు లక్ష్మన్న దివ్యాంగులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ విత్తనాలు సకాలంలో పంపిణీ చేయాలి

### – కలెక్టర్ డా. వినోద్ కుమార్‌కు బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ విజ్ఞప్తి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలో మరో 10 రోజుల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు సబ్సిడీతో కూడిన విత్తన కాయలను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ కు బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ దగ్గరకు వస్తున్న ఇంతవరకు రైతులకు సబ్సిడీ విత్తనాలు సకాలంలో అందజేస్తే.. రైతులు వ్యవసాయ పనులు ముగించుకుని పంటల సాగుకు సిద్ధమవుతారని తెలిపారు. వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు విత్తన కాయల పంపిణీకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జిల్లాలోని పలు గ్రామాలలో తాగునీటి సమస్య ఉందని, సమస్య పరిష్కరించాలని కోరారు. జిల్లాలోని ఆలయాలు భూములు అన్యాక్రాంతం కాకుండా, 22ఏ భూముల సమస్యలపై కలెక్టర్ తో వారు చర్చించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో తప్పనిసరిగా ప్రధాని మోడీ ఫోటో ఉండేలా ఆదేశాలివ్వాలని కూడా కలెక్టర్ ను ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రజా సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి అశోక్ నగర్ మండలం అధ్యక్షులు లక్ష్మణ్, బుక్కరాయసముద్రం మండల అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి , జిల్లా కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్ , ముస్తూరు ఆంజనేయులు, దామోదర్, జమదగ్ని పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనే మంత్రి ధ్యేయం

**-గ్రామాల ప్రగతికి ఎన్డీఏ కూటమి కట్టుబడి ఉంది**
**-తాగునీటి బోరు ప్రారంభోత్సవంలో హరీష్ బాబు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** గ్రామాల అభివృద్ధి సంక్షేమం కోసం అటు ఎన్డీఏ కూటమి ఇటు మంత్రి సత్య కుమార్ యాదవ్ కట్టుబడి ఉన్నారని మంత్రి కార్యాలయం ఇన్చార్జి హరీష్ రావు పేర్కొన్నారు. మంగళవారం ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా, ధర్మవరం రూరల్ మండలంలోని నెలకోట గ్రామంలో ఎప్పటి నుంచో ఉన్న మంచినీటి కొరతకు శాశ్వత పరిష్కారంలో భాగంగా నూతన బోరును ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు స్వయంగా ప్రారంభించి, పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. నేలకోట గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను తెలుసుకున్న సత్య కుమార్ యాదవ్ వెంటనే స్పందించి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మంత్రి సత్యకుమార్ యాదవ్ కి, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు కి కృతజ్ఞతలు తెలిపారు. మా గ్రామంలో త్రాగునీటి సమస్యతో చాలా కాలంగా ఇబ్బంది పడుతున్నాం. అదేవిధంగా ప్రధానమంత్రి కిసాన్ విద్యుత్ యోజన ద్వారా గ్రామాల్లో 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా కల్పించేందుకు చేపడుతున్న అభివృద్ధి పనులను కూడా హరీశ్ బాబు సమీక్షించారు. విద్యుత్ లైన్‌లు, ట్రాన్స్‌ఫార్మర్లు, పునర్నిర్మాణ పనుల పురోగతిని అధికారులచే తెలుసుకున్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంతో పాటు గృహ వినియోగానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించబడుతుంది. ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించేందుకు, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా హరీశ్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నేలకోట రాము, బిల్లే శ్రీనివాసులు, సుబ్బారావుపేట పవన్ కుమార్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దాతల దాతృత్వం

**ఉత్తమ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పదవ ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత ఉత్తమ ఫలితాలు సాధించిన దేవాంగం తోగట నేత కార్మికుల పిల్లలకు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులను అందజేసి వారిని అభినందించారు. గోరంట్ల పట్టణంలోని చౌడేశ్వరి కాలనీ నందు పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన దేవాంగ తొగట నేత కార్మికుల పిల్లలకు ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఉత్తమ ప్రతిబా పురస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పెద్ద బాలశిక్ష, డిక్షనరీ, భగవద్గీతలను బహూకరించి మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమం నిర్వహించేందుకు నిత్యశ్రీ జ్యువెలర్స్ నిమ్మల శ్రీధర్, ఆగిసం నాగరాజు వార్డు మెంబర్, వట్టి వెంకట రమణ, కట్టా నారాయణ భార్గవ్ ఆర్థిక సహకారం అందించడం జరిగిందన్నారు. పదవ తరగతి, ఇంటర్ ఉత్తమ మార్కులు సాధించిన పిల్లల సన్మానానంతరము ఆర్థిక సహకారము అందించిన దాతలకు శాలువా పూలహారంతో సత్కరించారు. అలాగే అల్పాహారము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంను రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, శ్రీ దేవాంగం జగదీశ్వర, తెలుగు పండిట్ కెంపుల నాగభూషణ, తెలుగు పండిట్ విజయ నాయక్, కెంపుల చంద్రమోహన్ తో పాటు కాలనీ ప్రజలు పాల్గొన్నారు. ఈ సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహణలో చౌడేశ్వరి కాలనీలో ఉండే సాఫ్ట్వేర్ ఇంజనీర్స్ విజయ్, గణేష్, హరి, భార్గవ్, హరినాథ్, శ్రీనాథ్, రాజేష్, సింధు, ఉషా, కిరణ్, నిమ్మల కిష్ట, మంజు, గిరీష్, ఉదయ్ కుమార్, హరిబాబు తదితరులు విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరిస్తూ 23వేల రూపాయలు ఆర్థిక సహకారము అందించడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## నీతి కథలు మంచి స్ఫూర్తినిస్తాయి

**- గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో ఉచిత శిక్షణా కార్యక్రమంలో భాగంగా నీతి కథలు మంచి స్ఫూర్తిని ఇస్తాయి అని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలియజేశారు. ఈ సందర్భంగా అంజలి సౌభాగ్యవతి మాట్లాడుతూ చదువుతోపాటు ఆటలు, డ్రాయింగ్, వివిధ కళలను, యోగాను అభ్యసించాలని యోగా వలన చక్కటి ఆరోగ్యం, మనశ్శాంతి లభిస్తుందని తెలిపారు. టీచర్ వెన్నెల ద్వారా నీతి కథలు చెప్పడం, వాటి వలన కలుగు నీతులను తెలపడం జరిగిందన్నారు. ఈ శిబిరం జూన్ 6వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రంథాలయాలలో చదువు, పోటీ పరీక్షలు, వివిధ విభాగాలకు చెందిన అంశాలకు గల పుస్తకాలు కూడా ఉచితంగా లభిస్తాయి అంతేకాకుండా మా గ్రంథాలయంలో ఉచిత సభ్యత్వములు కూడా నిర్వహిస్తున్నామని కేవలం ఆధార్ కార్డు జిరాక్స్ ఇచ్చినచో, రుసుమును దాతల ద్వారా సేకరించడం జరుగుతుందని ఇటువంటి అవకాశాన్ని కూడా పాఠకులు, నిరుద్యోగులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 24మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రమణ నాయక్, సత్యనారాయణ, శివమ్మ, గంగాధర్, పాఠకులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం

**–నూతన గ్రామ కమిటీ అధ్యక్షులు బూత్ కన్వీనర్ లో ఎన్నిక..**



**రామగిరి మేజర్ న్యూస్:** గ్రామాల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని రామగిరి మండల కన్వీనర్ సుధాకర్ తెలిపారు. మంగళవారం రామగిరి మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన రామగిరి పంచాయతీ కార్యవర్గ సమావేశంలో గ్రామ కమిటీ అధ్యక్షులను, బూత్ కన్వీనర్లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన గ్రామ కమిటీ అధ్యక్షులు బూత్ కన్వీనర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు గ్రామాలు అభివృద్ధి చెందడానికి గ్రామ కమిటీ అధ్యక్షులు బూత్ కన్వీనర్లు ఎంతో సహకరిస్తారని వారు తెలిపారు. రామగిరి పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కె విశ్వనాథ్ , అలాగే ఉపాధ్యక్షుడు హెచ్ శేఖర్ ఎన్నుకోవడం జరిగింది. 228 బూత్ కన్వీనర్–వై నాగరాజు కోకన్వీనర్ గా చంద్రశేఖర్, 229 బూత్ కన్వీనర్ గా జి గంగిరెడ్డి నాగరాజు, 230 కన్వీనర్ గా కంచుకుంట దుర్గప్ప కో కన్వీనర్ గా జనార్దన్ ఎన్నుకోవడం జరిగింది అని మండల టిడిపి నాయకులు తెలిపారు. .ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్ , పరంధామ యాదవ్ , క్లస్టర్ ముప్పాళ్ళ శివకుమార్ , గుర్రం శ్రీనివాసులు , తోగంటి నాగేష్ మాజీ సర్పంచ్ ఈ శ్రీనివాస్ గౌడ్ , విశ్వనాథ్ , కంచుకుంట దుర్గప్ప , ఎస్ ఆంజనేయులు , క్రాంతి, పూజారి చిన్న అక్కులప్ప, పేపర్ శ్రీనివాసులు, కంది బేడల సురేష్, ఆవులు ముత్యాలు కే సురేష్ లింగమయ్య , మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## గ్రామ కమిటీ అధ్యక్షులుగా విశ్వనాథ్ యాదవ్...



**రామగిరి మేజర్ న్యూస్:** గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా టిడిపి ప్రభుత్వం ప్రజలకు నాయకులు మరింత చేరువుగా ఉండాలని ఉద్దేశంతో గ్రామ కమిటీ అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రామగిరి కి చెందిన విశ్వనాథ్ యాదవ్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన విశ్వనాథ్ యాదవ్ మాట్లాడుతూ నన్ను ఎంపిక చేసినందుకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, యువ నాయకులు పరిటాల శ్రీరామ్ ,తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. నాకు ఇచ్చిన ఈ పదవిని బాధ్యతాయుతంగా పనిచేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ కోసం కృషి చేస్తానని విశ్వనాథ్ యాదవ్ తెలిపారు.

## ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు సర్వే

**మండల విద్యాధికారి గోపాల్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యాశాఖ నిర్వహిస్తున్న దివ్యాంగ పిల్లల గుర్తింపు సర్వే కార్యక్రమాన్ని గోరంట్ల మండలంలో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని చౌడేశ్వరి కాలనీ నందు దివ్యాంగ పిల్లలకు గుర్తింపు సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమ్మిళిత విద్యాబోధన ఉపాధ్యాయులు ఉమాదేవి, సిఆర్ఎఫ్ హారున్ బాషా, పిటిఐ అరుణకుమారి, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు, అనంతరం మండల విద్యాధికారి గోపాల్ మాట్లాడుతూ మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో దివ్యాంగ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వం ద్వారా అందుతున్న మౌలిక వసతులు, నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్న భోజనం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఉచిత గుండె వైద్య శిబిరాన్ని వినియోగించుకోండి..



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ యువ నాయకులు పరిటాల శ్రీరామ్ మరియు పరిటాల సిద్ధార్థ సహకారంతో వారి ఆధ్వర్యంలో శనివారం నాడు మండలంలోని ముత్యాలంపల్లి గ్రామంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు, డాక్టర్ రామ్మోహన్ చౌదరి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్క్ సూపర్ స్పెషాలిటీ సౌలభ్యంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు తెలిపారు. ఈ ఉచిత గుండె వైద్య శిబిరంలో బ్లడ్ షుగర్, బిపి, ఈసీజీ వంటివి చేయబడును. గుండెకు సంబంధించిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును అని ఈ హాస్పిటల్ నందు ఎన్టీఆర్ వైద్య సదుపాయం కూడా కలదని వారు తెలిపారు.

## మెగా రక్తదాన శిబిరంనకు విశేష స్పందన

**- తారక్ చేయూత చారిటబుల్ ట్రస్ట్, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రంగా థియేటర్ ఆవరణములో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరమునకు విశేష స్పందన రావడం జరిగిందని తారక్ చేయుత చారిటబుల్ ట్రస్టు, జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు అంకె రామాంజనేయులు ఉపాధ్యక్షులు వెంకటేష్, తుకారాం, ముత్యాలు, రమేష్, నవ కుమార్, వేణుగోపాల్, గురునాథ్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ నందమూరి తారకరామారావు జన్మదినం సందర్భంగా ఈ మెగా రక్తదాన శిబిరమును నిర్వహించడం మాకెంతో ఆనందదాయకంగా ఉందని తెలిపారు. రక్తదానం చేసిన వారికి ఒక లక్ష రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కలదు అని వారు తెలిపారు. ఇప్పటికే తారక్ చేయుత చారిటబుల్ ట్రస్టు, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరానికి 44 మంది రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ రక్తదాన శిబిరం విజయవంతం చేసినందుకు పేరుపేరునా వారు కృతజ్ఞతలను తెలియజేశారు.

## సొల్లాపురం వంకలో ఇరుక్కున్న ఆర్టిసి బస్సు

**–ట్రాక్టర్ సహాయముతో బయటికి..**



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల పరిధిలోని కనేకల్ ఉరవకొండ ఆర్ అండ్ బి మెయిన్ రోడ్డు సోల్లాపురం దగ్గర గల వంక పై చుట్టుపక్కల గ్రామాల్లో భారీగా కురిసిన వర్షం కారణంగా మంగళవారం రాత్రి వంక ఉధృతంగా ప్రవహించింది. ఈ వంకను దాటు ఎందుకు ప్రయత్నించిన ఆర్టీసీ బస్సు వంకలో ఇరుక్కుపోవడంతో స్థానికులు గమనించి ట్రాక్టర్ తో ఆర్టీసీ బస్సులు బయటకు రాగలరు దీనితో ప్రయాణికులు ఊపిరిపించుకున్నారు. వర్షాకాలంలో వంకలను దాటేటప్పుడు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులు పలు జాగ్రత్తలు సూచనలు చేస్తున్న ఒక ప్రవాహంలోనే ప్రయాణికులు వెళుతూ ప్రమాదాలకు గురి కావడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## అధైర్య పడకండి.. కార్యకర్తలకు అండగా నిలుస్తాం..

### – వైకాపా సమన్వయకర్త సాకే శైలజనాథ్



నార్పల,మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు ,బెదిరింపులకు వైకాపా నాయకులు, కార్యకర్తలు అధైర్య పడకుండా ఉండాలని కార్యకర్తలకు అండగా ఉంటానని నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ భరోసాను కల్పించారు. శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండల కేంద్రంలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో భాగంగా, నియోజకవర్గ సమన్వయకర్త వైకాపా నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శైలజానాథ్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో వైకాపాని మరింత పటిష్ఠం చేయాలన్న ఉద్దేశంతో ప్రతి కార్యకర్త చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎప్పటికప్పుడు గ్రామ స్థాయిలో ప్రజలకు తెలియజేయాలన్నారు. రానున్న ఎన్నికలలో వైకాపా నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా కుట్టు మిషన్ వితరణ



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ 42వ పుట్టినరోజు సందర్భంగా పుట్టపర్తిఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షుడు షామీర్ ఆధ్వర్యంలో హనుమాన్ కూ డలిలో మీనాక్షి అనే మహిళకు కుట్టు మిషన్ అందించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి గ్రామదేవత సత్తెమ్మ గుడిలో ఎన్టీఆర్ పేరు మీదుగా పూజ చేయించి అభిమానుల మధ్య కేక్ కోశారు. అనంతరం చెన్నే కొత్తపల్లి మండలం వెంకటం పల్లి గ్రామంలో నివాసముంటున్న నిరుపేదకుటుంబానికిచెందిన మీనాక్షికి ఇటీవలేఆమె భర్త అనారోగ్యానికి గురి అయ్యి మరణించారు .మహేశ్వర్ కు రెండు కిడ్నీ ఫెయిల్యూర్ అవడంతో భార్య మీనాక్షి ఒక కిడ్నీ ఇవ్వడం జరిగింది.మూడు నెలల కిందట మహేశ్వర్ చనిపోవడంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉంటే దీనిని గమనించి షామీర్, సాయి శ్రీకాంత్ సహకారంతో కుట్టు మిషన్ అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్,లోకేష్,జావిద్, సురేష్, రాజు ,శ్రీనివాసులు, సురేష్, అశోక్, రాము తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌ను రద్దు చేయాలి



కదిరి, మేజర్ న్యూస్ :కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, అసంఘటిత రంగ స్కీం వర్కర్లకు ఇఎస్ఐ అమలు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరణ ఆపాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కార్మికులు తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. నాయకులు పట్టణంలో ఆర్ అండ్ బి బంగ్లా నుండి ర్యాలీ తాసిల్దార్ కార్యాలయం వరకు నిర్వహించారు. అనంతరం కార్మిక సమస్యలపై నాయకులు ఏ కరువు పెట్టారు. తాసిల్దార్ మురళీకృష్ణ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, సిఐటియు పట్టణ నాయకులు రామ్మోహన్, ముస్తాక్, ఫాజిల్, ఆంజనేయులు, అంగన్వాడి యూనియన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తిరుపాల్, జనార్దన్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు అంజనమ్మ, గంగులమ్మ, సరస్వతి, రమణమ్మ సివిల్ సప్లై యూనియన్ నాయకులు బాబా ఫక్రుద్దీన్, మహబూబ్ బాషా, రైతు సంఘం నాయకులు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం ధ్వంసం



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: సత్య సాయి జిల్లా పుట్టపర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పట్టుబడిన అక్రమ మద్యాన్ని మంగళవారం డిప్యూటీ కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ , ఎక్సైజ్ అనంతపురం వారి ఆదేశాల మేరకు ధ్వంసం చేశారు. పుట్టపర్తి జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి, గోవింద్ నాయక్ వారి ఆధ్వర్యంలో పుట్టపర్తి ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వివిధ కేసుల్లో పట్టుబడిన కర్ణాటక మద్యము, ( 133.2 లీటర్లు) ఆంధ్ర మద్యము (112.3 లీటర్లు) నాటు సారాయి( 28 లీటర్స్) కల్లు (8 లీటర్లు) ను ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది , పంచాయతీ సిబ్బంది సమక్షములో బ్రాహ్మణపల్లి డంపింగ్ యార్డ్ సమీపంలో మద్యాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పుట్టపర్తి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ సురేష్, ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా కనుమ మారమ్మ జాతర మహోత్సవం

### – హాజరైన నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈర లక్కప్ప, వైఎస్ఆర్సిపి నాయకులు



మడకశిర మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆమిదాలగొంది గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి మరియు శ్రీ కనుమ మారమ్మ జాతర మహోత్సవాలు మంగళవారం గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప, వైఎస్ఆర్సిపి నాయకులు హాజరయ్యారు. తొలుతగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు అర్చకులు వేదమంత్రాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారికీ స్థానికనాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం కనుమ మారెమ్మ దేవికి వారు అర్చకులచే నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి ని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప, రాష్ట్ర కార్యదర్శి.గోవర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షులు రామిరెడ్డి , మాజీ వక్కలిగ డైరెక్టర్ నాగరాజు,జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి,జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి మంజునాథ్,సర్పంచ్ రంగనాథ్, వైఎస్సార్సీపీ నాయకులు శ్రీరామరెడ్డి, గోపి,నాగరాజు, దొడ్డయ్య, శేషు,నరేష్ రెడ్డి,నగేష్,లక్ష్మీ, మంజునాథ్, రంగనాథ్, ధను,నరసింహ, బాలు, విజయ్, శశి,, మంజునాథ్, దాసన్న తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్ట్‌కు ఆర్థిక సహాయం



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలో అనేక సంవత్సరాలుగా జర్నలిస్ట్‌గా పనిచేస్తూ అందరితో సఖ్యతగా మెలుగుతున్న జర్నలిస్ట్ రాజగోపాల్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో హిందూపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు దృష్టికి రావడంతో వెంటనే ఆయన ఆర్థిక సహాయం అందజేసి ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలనే మానవతా దృక్పథంతో దివ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిజెపి నాయకులు, హైకోర్టు అడ్వకేట్, పరిగి వేణుగోపాలరావు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి రాజగోపాల్ ఆరోగ్యం కోసం తక్షణ సహాయంగా రూ.10000 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వేణుగోపాలస్వామి మాట్లాడుతూ సమాజ శ్రేయస్ కోసం ప్రజాసేవలో నిమగ్నమై తమ ఆరోగ్యాన్ని సైతం ఫణంగా పెడుతూ జర్నలిస్టులు నిస్వార్ధంగా చేస్తున్నారని, అయితే అలాంటి వారికి ఆపద వచ్చినప్పుడు వారి పరిస్థితి చాలా బాధాకరమన్నారు. జర్నలిస్టు మిత్రులకు ఇలాంటి సమస్యలు వచ్చిన తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అదేవిధంగా రాజగోపాల్ ఆరోగ్యం పూర్తి పోలుకునే వరకు తన వంతు అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా వేణుగోపాల స్వామికి రాజగోపాల్ కుటుంబ సభ్యులు, జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు అంజనామూర్తి, అల్లి పీరా, ప్రశాంత్, గంగప్ప ,రమేష్, గిరీష్, జబీఉల్లా తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహం వద్ద సిపిఐ నిరసన

### – రాయితీ విత్తనాలు అందజేసి రైతులను ఆదుకోవాలి



పెద్దవడుగూరు మేజర్ న్యూస్: ప్రస్తుతం ఖరీఫ్ కాలంలో రైతందానికి రాయితీ వేరుశనగ విత్తన కాయలను అందజేసి ఆదుకోవాలని కోరుతూ మంగళవారం మండలంలోని క్రిష్టిపాడు లో సిపిఐ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఆ పార్టీ మండల కార్యదర్శి వెంకట రాముడు యాదవ్, సహాయ కార్యదర్శి రంగస్వామి, ఆదినారాయణ ఓపిరెడ్డి నారాయణస్వామి ఆది రంగారెడ్డి గంగన్న,పక్రుద్దీన్,బాబయ్య, రవీంద్ర తదితరులు పాల్గొని క్రిష్టిపాడు లోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలియజేస్తూ ప్రభుత్వం అన్ని రైతు సేవా కేంద్రాల్లో 90 శాతం రాయితీతో రైతులకు విత్తన కాయలను అందించాలని కోరారు. అలాగే పండించిన పంటలకు స్వామినాథన్ కమిటీ సిఫారసుల అమలు చేయాలని, బోరుబావులకు మీటర్లు బిగించరాదని,గుత్తి కేంద్రంలో పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



పామిడి. మేజర్ న్యూస్ : పట్టణంలో ప్రముఖ సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్ 42వ జన్మదిన వేడుకలను టీం తారక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో అభిమానులు రక్తదానం నిర్వహించారు. తదానంతరం హనుమాన్ థియేటర్ వద్ద కేక్ కట్ చేసి తమ హీరోకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టీం తారక్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## నార్పలలో అన్నదానం



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల లో జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహిం చారు. అభిమానులు కేక్ ను కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. తమ అభిమాన హీరో పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలను విజయవంతం చేసిన నార్పల మడల ప్రజలకు, స్నేహితులకు,ఎన్టీఆర్ ఫాన్స్ అందరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేరు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు సాయి,ఇస్మాయిల్ ,హర్ష,నజీర్, ఈషా, నరసింహ,రాజు,రాఘవ,హరి, విష్ణు,వేణు,వినోద్ ,రాజేష్ , ఆనంద్ , కార్తీక్ , బాబా సలాం తదితరులు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న పెను ప్రమాదం

### – పట్టించుకోని విద్యుత్ అధికారులు

మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని సి కొడిగేపల్లి గ్రామంలో కల్లుమర్రి రహదారి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం పక్కకు ఒరగడంతో విద్యుత్ వైర్లు చేతికందే ఎత్తులో ఉండడంతో ఏ క్షణాన ఏ ప్రమాదం జరుగుతుందో అని స్థానిక ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. రహదారి పక్కనే స్తంభం ఒరిగిపోవడంతో విద్యుత్ వైర్లు చిన్నపిల్లలకు సైతం చేతికి తగిలి ఎత్తులో ఉన్నాయని అదేవిధంగా రహదారిపై వచ్చి పోయే ప్రయాణికులకు ప్రమాదం పొంచి ఉందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి పక్కకు ఒరిగిన విద్యుత్ స్తంభాన్ని పునరుద్దరించి ఈ ప్రమాదం నుండి ప్రజలను రక్షించాలని స్థానిక ప్రజలు విద్యుత్ అధికారులను విన్నవించారు.



## ఏషియన్ పెయింట్స్ విక్రయాల్లో

# మొదటి స్థానంలో కదిరి ఎంఎస్ పెయింట్స్

### - మూడు అవార్డులు అందుకున్న ఎంఎస్ పెయింట్స్ నిర్వాహకులు ఇమ్రాన్



కదిరి, మేజర్‌న్యూస్ : తిరుపతి ఏరియా పరిధిలో ఏషియన్ పెయింట్స్ విక్రయాల్లో మొదటి స్థానంలో కదిరి ఎంఎస్ పెయింట్స్ నిలిచినట్లు ఆ ప్రొడెక్ట్ ఏరియా మేనేజర్ సందీప్ తెలిపారు. మంగళవారం కదిరి పట్టణంలో ఎంఎస్ పెయింట్స్ నిర్వాహకులు అల్లాబకాష్, ఇమ్రాన్‌లను ఆయన అభినందనలు తెలియాజేశారు. తిరుపతి ఏరియా పరిధిలో ఎంఎస్ పెయింట్స్ షాపు నిర్వాహకులు ఏషియన్ పెయింట్స్ ఎక్కువగా విక్రయాలు చేయడం జరిగిందని కొనియాడారు. ఈ సందర్బంగానే షాపు నిర్వాహకులు చేత కేక్ కట్ చేయించడంతో పాటు దుశ్శాలువలు కప్పి సన్మానిస్తూ షీల్డ్‌లను అందజేశారు. అనంతరం ఏరియా మేనేజర్ సందీప్ మాట్లాడుతూ ఎంఎస్ పెయింట్స్ నిర్వాహకులు ఏషియన్ పెయింట్స్ అమ్మకాల్లో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. గత 8 సంతవ్సరాల నుంచి కదిరి పట్టణంలో ఇమ్రాన్ ఏషియన్ డీలర్‌గా కొనసాగుతున్నారని తెలిపారు. మార్కెట్‌లో పోటీ తత్వం ఎక్కువగా ఉంటుందని, అయినా కూడా కస్టమర్లను ఆకట్టుకొంటూ ఏషియన్ పెయింట్స్ విక్రయాల్లో సక్సెస్ అయినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత ముందుకు వెళ్లాలని, ఆయనకు కంపెనీ తరపున అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఎంఎస్ పెయింట్స్ నిర్వాహకులు ఇమ్రాన్ మాట్లాడుతూ తాను కంపెనీ సహాయ సహకారాలతో తాను నేడు తిరుపతి ఏరియాలో మొదటి స్థానంలో నిలిచినట్లు తెలిపారు. కంపెనీ ప్రొడెక్ట్స్ యాజమాన్యం కారణంగానే తాను ఈ స్థాయికి వచ్చినట్లు తెలిపారు. ఏషియన్ పెయింట్స్ యాజమాన్యం, తనతోపాటు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న తోటి సిబ్బందితో తాను నెంబర్ నిలవడం ఆనందంగా ఉందన్నారు. ఇందులో ప్రొడెక్ట్స్ యాజమాన్యం, తన కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే ముందుకు వెళ్లానని, మొదట్లో తాను సైతం ఇబ్బందులు పడ్డానని, అయినా కూడా కంపెనీ యాజమాన్యం ప్రోత్సాహం, తనకు సంస్థ ఉద్యోగుల కృషి ఆమోఘమన్నారు. నేడు కదిరిలో ఎంఎస్ పెయింట్స్ పేరు రావడానికి తన తల్లిదండ్రుల కృషినే కారణమని, రానున్న రోజులలో ఏషియన్ పెయింట్స్ కస్టమర్లకు మరింత చేరువ చేస్తానని, తనను ప్రోత్సహించిన కంపెనీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రొడెక్ట్ కంపెనీ ఉద్యోగులు, ఎస్ఎస్ఓ లతీఫ్, టిఎస్ఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## గురువారం నీలకంఠాపురం దేవస్థానములలో

# శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు

**- దేవస్థానములు కమిటీ చైర్మన్ రఘువీరారెడ్డి**



మడకశిర,మేజర్ న్యూస్ : ఇదే నెల 22న గురువారం నీలకంఠాపురం దేవస్థానములలో శ్రీ హనుమాన్ జయంతోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు దేవస్థానసులు కమిటీ చైర్మన్ రఘువీరారెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 7 గంటలకు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి , శ్రీ అభయాంజనేయ స్వామి వార్లకు పంచామృత అభిషేకం, ఆలయ ఆవరణంలో ఉన్న యాగశాలలో ప్రత్యేక హెూమాలు. ఉదయం 11:30 గంటలకు కాలని లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నుండి కలశంతో ఊరేగింపుగా నీలకంఠాపురం దేవస్థానములకు చేరుకొని అక్కడ ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహంను ఆలయ మాడవీధులలో ప్రకారోత్సవంగా వచ్చి తోపులో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నుండి కలశంతో ఊరేగింపుగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం చేరుకొని అక్కడ స్వామి వార్లకు విశేష పూజలు నిర్వహించి, అనంతరం మహా మంగళారతి తీర్థ ప్రసాద వినియోగం. సాయంత్రం 6 గంటలకు స్వామి వారి ఉత్సవ విగ్రహంను ఆలయ మాడవీధులలో ప్రాకారోత్సవంను భక్తి శ్రద్దలతో నిర్వహించనున్న ట్లు దేవస్థానములు ప్రధాన అర్చకులు నరేష్ బట్టర్,శ్రీనివాసులు తెలిపారు. భక్తులందరూ స్వామివారి సేవలో పాల్గొని శ్రీ హనుమాన్ వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా వారు కోరారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ కలెక్టర్



అగలి మేజర్ న్యూస్: స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం డిప్యూటీ కలెక్టర్ జీ.బీ. విశ్వనాథ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రెవిన్యూ రికార్డులను పరిశీలించారు. అగలి మండలంలో అసైన్డ్ భూములు ఎన్ని ఎకరాలు ఉంది, పట్టా భూములు ఎన్ని ఎకరాలు ఉందని తహసిల్దార్ సుబ్బారావు, మండల సర్వేయర్ మారుతి ల ను అడిగి తెలుసుకున్నారు. మండలంలో సోలార్ పవర్ ప్రాజెక్ట్ కు అవసరమైన ప్రభుత్వ భూమి ఏ పంచాయతీలో ఉందని వివరాలను సేకరించాలన్నారు. ప్రభుత్వ భూమి సేకరణకు బంజరు భూమి, బీడు భూములకు చెందిన పట్టాదారు రైతుల వివరాలతో కూడిన పత్రాలను సిద్ధం చేసి ఉంచాలని తహ సిల్దార్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుబ్బారావు సర్వేయర్ మారుతి పాల్గొన్నారు.

# ఉపాధి దినాలు 200 రోజులకు పెంచాలి..




నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా కరువు జిల్లా అయిన శ్రీ సత్య సాయి జిల్లాలో ఉపాధి కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించాలని, 200 రోజులకు పని దినాలు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని ఎన్ రెడ్డివారిపల్లి గ్రామ సమీపంలోని కొత్త కుంటలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల తో ఆయన సమావేశమై కార్మిక చట్టాల గురించి వారికి అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కార్యక్రమం చేపడుతోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు బడ్జెట్ లో ఉపాధి హామీ పథకానికి ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించిందన్నారు. పని ప్రదేశాలలో కనీసం ప్రథమ చికిత్స కిట్లను కూడా లేక పోవడం ఈ ప్రభుత్వం కూలీలు,కార్మికుల పట్ల చూపుతున్న నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు.వేసవిలో నీడ,మంచినీరు,మజ్జిగను వేతన దారులకు ప్రభుత్వమే అందించాలన్నారు. ప్రతి వేతనదారునికి ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చేయించాలి, నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకూ పెరగడంతో కూలీలు, కార్మికులు, రైతులు, సామాన్య ప్రజల కు భారం అవుతు న్నదని, ఉపాధి హామీ పథకంలో వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అర్హులందరికీ రేషన్ కార్డులు,ఇంటి పట్టాలు మంజూరుచేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి రమణ, సిపిఐ మండల కార్యదర్శి జి రమణ ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మయ్య,మల్లిరెడ్డి,ఈశ్వర్ రెడ్డి,లాలూ సాబ్,రేణికేశ్వర్ రెడ్డి,అమ్మజాన్, గోవిందమ్మ, రమణమ్మ,ఫకీర్ బి,సరస్వతి,స్వాతి, లక్ష్మీదేవి,రామమోహన్ రెడ్డి,వెంకటయ్య,రమణ తదితర ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంతో పాటు జిల్లాలోని అన్ని మున్సిపల్ పట్టణాలు, మండల కేంద్రాలలోని కూడళ్ళు... జాతీయ/రాష్ట్రీయ రహదారులపై ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాలలో విస్తృతంగా వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని...సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలని సూచనలు చేశారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు.రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసుల చర్యలు చేపట్టారు.



ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116




## లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి..

### 8 గంటలు పని విధానాన్ని అమలు చేయాలి

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : కార్మికులకు ఎనిమిది గంటలు పని విధానాన్ని అమలు చేయాలని పుట్టపర్తి సిఐటియునాయకులూ ,అంగన్వాడీలు మంగళవారం పుట్టపర్తి గణేష్ కూడలిలో మానవహారం, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం 26వేలు అందజేయాలని లేనిదే రోజు గడవని , అధిక ధరలు వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కార్మికుల మెడకు ఉరితాడైన నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా కనీసం 26,000 చెల్లించాలని, కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేసి రెగ్యులరైజేషన్ చేయాలని, అంగన్వాడీ, ఆశ, యనిమేటర్లు వంటి స్కీం వర్కర్ల అందరిని నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, రైతుల పంటల గిట్టుబాటు ధర చట్టం చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి రోజు వేతనం 600 చెల్లించాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులు పరిశ్రమల యాజమాన్యాలకు, కార్పొరేట్లకు, మోడీ ప్రియ మిత్రులకు లాభదాయకమని, దేశంలో కష్టించి పనిచేసే 90 శాతం మంది ప్రజాలైన కార్మిక వర్గానికి, ఉద్యోగులకు, అసంఘటితరంగ కార్మికులకు ఉరితాడు వంటివని విమర్శించారు. ఇవి అమలులోకి వస్తే ఇప్పటి వరకు కార్మికుల హక్కులైన పర్మినెంట్, బోనస్, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, ప్రమాద నష్టపరిహార చెల్లింపు, సమాన పనికి సమాన వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రద్దు చేయడబతాయని తెలిపారు. బ్రిటిష్ పాలన రోజుల్లో బానిసబ్రతుకులు తిరిగి రాబోతున్నాయని కార్మిక వర్గాన్ని హెచ్చరించారు. కావున కేంద్రంలో ఉన్న 11 కార్మిక సంఘాలు ఉమ్మడిగా జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె చేసి ఈ నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయించుకోవాలని ఉద్యోగులకు కార్మికులకు పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా కార్మికులకు లభించిన హక్కులను సైతం రద్దు చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బేల అంజి ముత్యాలప్ప, నాగార్జున, సుజాత, నాగమణి ,తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ యూనియన్ నుంచి ప్రెసిడెంట్ శివప్రసాద్ వైస్ ప్రెసిడెంట్ రాజబాబు, నాయక్ ట్రెజరర్ జాఫర్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



పామిడి. మేజర్ న్యూస్:మండలంలోని కట్టకిందపల్లి గ్రామ సమీపాన మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో లక్ష్మీదేవి మృతి చెందింది. పోలీసుల వివరాల మేరకు... వజ్రకరూరుకు చెందిన వరలక్ష్మి తమ్ముడు వీరాతో కలిసి ద్విచక్ర వాహనంలో పామిడికి బయలుదేరింది. పామిడి నుంచి వజ్రకరూరుకు వెళ్తున్న బొలెరో వాహనం ఎదురుగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ సంఘటనలో లక్ష్మీదేవికి తీవ్ర రక్త గాయాలయ్యాయి. క్షతగాత్రురాలిని హుటాహుటిన వజ్రకరూరు ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స నిమిత్తం గుంతకల్లు ఆసుపత్రికి తరలించారు. గుంతకల్లులో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలికి భర్త లక్ష్మీనారాయణ, ఒక కొడుకు ఒక కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## దుప్పట్లు పంపిణీ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఆర్ట్ ఆఫ్ గివింగ్ ఇంటర్నేషనల్ సంస్థ 12 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఆదరణ సేవా హోమ్ లో మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మై భారత్ స్టేట్ కో ఆర్డినేటర్ బిసాతి భరత్ , సెంట్రల్ యూనివర్సిటీ ఫ్యాకల్టీ డా. ఓ. ప్రణతి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత జయ మారుతి, పవన్ ,అంబరీష్ పాల్గొన్నారు. అతిథులు మాట్లాడుతూ ఆర్ట్ ఆఫ్ గివింగ్ ఫౌండేషన్ డే ను పురస్కరించుకుని స్థానిక ఆదరణ సేవా హోమ్ లో ఉన్న వృద్ధులు, అనాథల కోసం దుప్పట్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆర్ట్ ఆఫ్ గివింగ్ అనేది ఈ సంవత్సరం నైబర్ హుడ్ గుడ్ అనే నినాదంతో దేశవ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆర్ట్ ఆఫ్ గివింగ్ అనేది ఒక అంతర్జాతీయ సంస్థ ప్రొఫెసర్ అచ్యుత సమంతా అనే వ్యక్తి ఆర్ట్ ఆఫ్ గివింగ్ అనే సంస్థను స్థాపించి దేశ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూడా వివిధ జిల్లాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.




## మెడికల్ కళాశాలలో కావాల్సింది..

# సస్పెన్షన్లు కాదు.. డబ్బు రికవరీ

- మెడికల్ కళాశాలలో మెస్ బిల్లులు 20లక్షలపైగా స్వాహా చేసిన వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలి - మెస్ బిల్లులు దొంగలించిన వారి నుండి డబ్బులు రికవరీ చేయాలి
- మెడికల్ కళాశాలకు ఎంక్వైరీకి వచ్చిన డీఎంఈ నరసింహులుకి అడిషనల్ డీఎంఈ వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లుకి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి
- ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : మెడికల్ కళాశాలలో మెస్ బిల్లులు 20లక్షలపైగా స్వాహా చేసిన వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలి మెడికల్ కళాశాలకు విజయవాడ నుండి ఎంక్వైరీకి వచ్చిన డీఎంఈ నరసింహులు గారికి అడిషనల్ డీఎంఈ వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లుకి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థుల మెస్ బిల్లులు దాదాపు 20 లక్షలకు పైగా అక్కడ పనిచేస్తున్న అకౌంటెంట్ స్వాహా చేయడం జరిగిందని నిన్నటి రోజున ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం అనంతరం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ అకౌంటెంట్ ను సస్పెండ్ చేస్తున్నట్లు పేపర్లలో ప్రకటనలు ఇవ్వడం జరిగింది. అకౌంటెంట్ ను సస్పెండ్ చేయడానికి ఏమైనా ప్రభుత్వ ఉద్యోగిన అని ప్రశ్నించారు, 20 లక్షలకు పైగా మెస్ బిల్లులు స్వాహా చేసిన వారి నుండి డబ్బులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. గత కొన్ని రోజుల క్రితం నుండి ఈ అంశం పైన ఎంక్వైరీ కమిటీ జరుగుతున్న సందర్భంలో ఎంక్వయిరీ కమిటీలో ఉన్న సభ్యులను మెడికల్ కళాశాలలో ఉన్న కొంతమంది వారిని భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.. ఏదైనా ప్రభుత్వ విద్యా సంస్థలలో హాస్టల్లో మెస్సులను అక్కడ ఇన్చార్జిగా తీసుకున్నటువంటి వార్డుల పర్యవేక్షణలో జరుగుతుంది కానీ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వార్డెన్ల పర్యవేక్షణలో కాకుండా అక్కడ పర్సనల్గా ఏర్పాటు చేసుకున్న అకౌంటెంట్ కను సన్నల్లో జరగడం సరైంది కాదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వ మెడికల్ కళాశాల అధికారులు ఈ అంశం పైన విచారణ జరిపించి బాధ్యుల పైన కేసు నమోదు చేసి డబ్బులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. దేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మంజునాథ్, ఉమా మహేష్, నాయకులు పవన్ పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

### - జిల్లా కార్మిక సంఘాల నేతలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు, ఏఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి కిషోర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాలు మే 20 న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె దేశంలో పరిమాణాల వలన జూలై 9 కి వాయిదా పడింది,ఈ రోజు జరగాల్సిన సమ్మె బదులు బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజారెడ్డి,ఓబులు ,కిషోర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి మే 20 న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మె చేపట్టాయని దేశంలో జరుగుతున్న పరిణామాల వలన జూలై 9 కి వాయిదా పడిందన్నారు,కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక హక్కులను పూర్తిగా హరించిందన్నారు,కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నా అమలు జరగడం లేదన్నారు,అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు,కేంద్రంలో 8 వ రాష్ట్రంలో 12 వ వేతన సంఘం ఏర్పాటు చేయాలన్నారు,కార్మిక చట్టాలను కొనసాగించి లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు,కేంద్రం విధానాలు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా ఉన్నాయన్నారు,ప్రైవేటీకరణ విధానాలు నిలుపుదల చేసి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్నారు,సుప్రీం కోర్టు సూచన మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు,పర్మినెంట్ కార్మికులకు బకాయి ఉన్న డిఏ లు,సరెండర్ లీవ్స్ ఏన్కాష్ మెంట్లు వెంటనే ఇవ్వాలన్నారు, స్కీం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలన్నారు, ఆటో, హమాలీ, వీధి వ్యాపారస్థులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు,భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలన్నారు. ఇతర డిమాండ్లపై జూలై 9న జరుగు సమ్మెలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్ర, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, వైయస్సార్ టి యు సి అధ్యక్షులు ఓబిరెడ్డి, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, ఏఐఎఫ్టియూ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

## నిరుపేదల వివాహాలకు ఆర్థిక సహాయం అందజేత



నార్పల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని నాగులగుడ్డం గ్రామానికి చెందిన వన్నూరప్ప,లక్ష్మీనారాయణమ్మ కుమార్తె వివాహానికు 10వేల ఆర్థిక సహాయంను వైకాపా నాయకుడు నాగులగుడ్డం వెంకట రమణ అందించారు.అదే విధంగా గురుగుంట్ల గ్రామానికి చెందిన నాగన్న,తిరుపాలమ్మల కుమార్తె రేపు వివాహంకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమం లో శ్రీనివాసులు, నడిపి ఆంజనేయులు,సతీష్ ,లక్ష్మన్న,శివ, పవన్ కుమార్, రమేష్ ,లక్ష్మణ్ ,గంగాధర్, నల్లప్ప,కుళ్ళాయప్ప, నగముని, మల్లి తదితరులు పాల్గొన్నారు.

# 23న జరిగే మినీ మహానాడు పండుగకు తరలి రండి

**-పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్దాం**

**-ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం పిలుపు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గ మినీ మహానాడుకు భారీ ఎత్తున తెలియజేసాం నాయకులు కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య పిలుపునిచ్చారు. 23న జరిగే ఈ మినీ మహానాడు కు ధర్మారం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పరిటాల శ్రీరామ్ నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు మహేష్ చౌదరి, పరిచే సుధాకర్ తదితరులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతి ఏడాది జరిగే మినీ మహానాడు పండుగను ధర్మవరం నియోజకవర్గంలో పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో అట్టహాసంగా విజయవంతంగా జరుపుకుందామని తెదేపా నాయకులు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులకు పిలుపునిచ్చారు. ఈనెల 23 శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు ధర్మవరం పట్టణం గాంధీనగర్ లో గల శ్రీ మారుతీ రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపంలో మినీ మహానాడు కార్యక్రమం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ,ఈ కార్యక్ర మమునకు ముఖ్య అతిథులుగా ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ గౌరవనీయులు పరిటాల శ్రీరామ్ తో పాటు,హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కెపార్థసారధి గారు,నియోజకవర్గ అబ్జర్వర్ నాగేంద్ర కుమార్ హాజరవుతున్నారన్నారు .ఈ కార్యక్రమమును విజయవంతం చేయుటకు నియోజకవర్గంలో గల తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులందరూ హాజరుకావాలని తెలుగుదేశంపార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగూర్ హుస్సేన్, శ్రీశైలం పురుషోత్తం గౌడ్, రాళ్లపల్లి షరీఫ్, విజయ సారథి చౌదరి, చిగిచెర్ల రాఘవరెడ్డి, మాధవరెడ్డి, చేనేత నాయకులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల మొండి వైఖరి నశించాలి

**-అక్రమార్కులకు ఆర్డిఓ సహకారం**

**-ప్లంబర్స్ మాటున ప్రభుత్వ భూమిని దోచేసిన పట్టించుకోని యంత్రాంగం**

**-రిలే నిరాహార దీక్షలు సిపిఐ నాయకులు మధు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవర పట్టణంలో రూ 60 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తిని ప్లంబర్స్ మాటున దోచేసిన వారికి సాక్షాత్తు ఆర్డిఓ సహకరించడం సిగ్గుచేటని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు పేర్కొన్నారు. అక్రమార్కులకు వెన్నుదన్నుగా నిలిచిన ఆర్డీవో తీరు నిరసిస్తూ మంగళవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ రిలే నిరాహార దీక్షలు సిపిఐ ఏఐటీయూసీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్లంబర్స్ అసోసియేషన్ నాయకులు చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు మాట్లాడుతూ ధర్మవరం ఆర్డీవో వ్యవహరిస్తున్న తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలు విలువచేసే ప్రభుత్వాస్తిని కేవలం ముగ్గురు వ్యక్తులు దోచేసి బినామీ పేర్లతో పట్టాలు పొందినట్లు నివేదిక అందినప్పటికీ అక్రమార్కులకు ఆర్డిఓ సహకరించడం ఆశ్చర్యాన్ని గురిచేస్తుందన్నారు. . ఇప్పటికైనా ఈ ఆర్టీవో మొద్దు నిద్ర వీడి వెంటనే స్పందించి 650-2 సర్వే నెంబర్ లో ఎవరైతే అనర్హులు ఉన్నారో వారిని వెంటనే తొలగించి వారి దొంగ పట్టాలను రద్దుచేసి అర్హులైన ప్లంబర్స్ కార్మికులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోకపోతే రాబోయే కాలంలో అధికారుల్ని రోడ్డు మీదికి తీసుకొచ్చే విధంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని రెవెన్యూ కార్యాలయాల్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, ఏఐటియుసి కార్మిక సంఘం నాయకులు ఎర్రం శెట్టి రమణ, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మిక సంఘం అధ్యక్షులు, గోవిందరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, తాజుద్దీన్, సురేంద్ర, మసూద్, చిన్న, నాగేంద్ర, శ్రీనివాసులు,మహిళా సమాఖ్య నాయకులు లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే, టీడీపీ నేతలు



**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మడకశిర ఎమ్మెల్యే, టీటీడి బోర్డు నెంబర్ ఎం స్ రాజు, ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంకు చైర్మన్%ఉ% ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి , డీసీఎంస్ చైర్మన్ నెట్టం వెంకటేష్ , టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి పాల్గొన్నారు.

# టిడిపి గ్రామ కమిటీ ఎన్నిక

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి గ్రామపంచాయతీ టిడిపి కమిటీని మండల కన్వీనర్ జింక సూర్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి పాముదాయి రఘు ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా విష్ణువర్ధన్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంజన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.